RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :109 సోమవారం, ఆగుష్టు 04, 2025, పేజీలు -20 వెల :5/-

## బీహార్‌లో ఓట్లు గల్లంతు..

# తమిళనాడులో ఓటర్ల పెరుగుదల

### -చిదంబరం-



**హైదరాబాద్:** బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై రోజురోజుకు కాంగ్రెస్ విమర్శలు తీవ్రతరం చేస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నాయకులంతా ఈసీ నిర్ణయంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి పీ చిదంబరం ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

-మిగతా 2లో

# అందుకే పాదయాత్ర చేస్తున్నాం

### -మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు-



**నిజామాబాద్:** స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.

-మిగతా 2లో

## 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసింది ఏంటి?

# చర్చకు సిద్ధమా?

### -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ సవాల్-

వివరాలు 2లో




## ఆ పీఠాన్ని టార్గెట్ చేసుకున్న బీఆర్ఎస్.. అసలు ప్లాన్ ఇదేనా..?




**నాగర్ కర్నూల్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నాగర్ కర్నూల్లో పాగా వేసేందుకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రాబోయే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను వేదికగా ఎంచుకోవాలని భావిస్తోంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో ప్రణాళికను రూపొందించారు. దీన్ని అమలు చేయాల్సిన బాధ్యతను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావులకు అప్పగించారు.

## లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు

### -కవిత-



హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతల తీరుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంటి ఆడబిడ్డపై వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సోదరులు ఎవరూ మాట్లాడలేదు అని తీవ్ర స్థాయిలో ఆవేదన చెందారు.

-మిగతా 2లో

## కవిత గురించి మాట్లాడటం వృథా..

# జగదీశ్ రెడ్డి షాకింగ్ కామెంట్స్




**సూర్యాపేట:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లాడుతున్నారని విమర్శించారు జగదీశ్ రెడ్డి. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. ఇవాళ(ఆదివారం) సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2లో

# శభాష్ సైబర్ పోలీస్..

# ఆన్‌లైన్ మోసాలకు చెక్




**హైదరాబాద్:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై తన ఉక్కుపాదం మోపుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలను అరెస్ట్ చేస్తూ.. తనదైన శైలీలో దూసుకుపోతుంది. సైబర్ నేరాలను వెంట వెంటనే పరిష్కరిస్తూ.. అటూ.. ప్రజలతో, ఇటూ.. ప్రభుత్వంతో ఔరా అనిపించుకుంటుంది. తాజాగా 2025 సంవత్సరంలో 228 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి శభాష్ అనిపించింది. సైబర్ క్రైమ్‌లో అరెస్ట్ అయిన నిందితులపై దేశవ్యాప్తంగా 1313 కేసులు, తెలంగాణలో 1089 కేసులు నమోదైనట్లు గుర్తించింది సైబర్ సెక్యూరిటీ బ్యూరో. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఇవాళ (ఆదివారం) సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ. 92 కోట్లు మోసం చేసినట్లు విచారణలో వెల్లడించారు. 66 మంది ఫేక్ కాల్ సెంటర్ నేరాల్లో అరెస్టు, 77 మంది ఇన్వెస్ట్‌మెంట్, జాబ్ ఫ్రాడ్ కేసులో అరెస్టు చేశారు. మరో 18 మంది సైబర్ నేరాలు, 13 మంది ఆన్‌లైన్ ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో అరెస్ట్ అయ్యారు. నిందితుల్లో ఎక్కువగా ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బ్యాంక్ ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. ఫేక్ కాల్ సెంటర్ కేసులో గుజరాత్‌లో 63 మందిని అరెస్టు చేశారు. అమెరికా పౌరులని టార్గెట్ చేస్తూ మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారు. అలాగే సూరత్ కేంద్రంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న 20 మందిని అరెస్టు చేశారు. ఆన్‌లైన్‌లో లైంగిక వేధింపుల కేసుల్లో 15 మందిని ఈ ఏడాది అరెస్ట్ చేశామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వెల్లడించారు.

## కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు..

# కేసీఆర్‌పై మంత్రి వివేక్ ధ్వజం





**సిద్దిపేట జిల్లా:** కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు ఖర్చు చేశారని ఆక్షేపించారు. ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) గజ్వేల్ నియోజకవర్గంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొని మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులను చేయడానికి మాత్రమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తోందని.. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. గతంలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు. వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం**

'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్ధిపేట జిల్లాకు అమలు అయ్యాయి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్‌ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం, రూ. 12 వేల కోట్లతో సన్నబియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం. సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967 నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతులకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు

# కోర్టు శాశ్వత జీవిత ఖైదు

### -తొలి రోజు జైలులో ప్రజ్వల్ రేవణ్ణ-



**బెంగళూరు:** పలువురు మహిళలపై లైంగిక దాడి కేసులో మాజీ ప్రధాని దేవగౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు ప్రజాప్రతినిధుల కోర్టు శాశ్వత జైలు శిక్ష విధించిన నేపథ్యంలో అతడిని బెంగళూరులోని పరప్పన్ అగ్రహార సెంట్రల్ జైలుకు శనివారం పోలీసులు తరలించారు. అనంతరం అతడికి ఖైదీ నెంబర్ 15528ను కేటాయించారు. అయితే అతడు గత రాత్రి.. అంటే శనివారం రాత్రి చాలా విచారంతోపాటు కొంత ఒత్తిడితో కనిపించారని జైలు అధికారులు ఆదివారం తెలిపారు. ఇక శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత ప్రజ్వల్ ఆరోగ్యాన్ని వైద్యులు పరీక్షించారని చెప్పారు. అతడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వెల్లడించారన్నారు. వైద్యుల పరీక్షిస్తున్న సమయంలో సైతం అతడు ధీనంగా ఉన్నడని.. అలాగే తన బాధను వారికి వ్యక్తం చేశాడని చెప్పారు. మరోవైపు ప్రజా ప్రతినిధుల కోర్టు ఇచ్చిన తీర్పుపై తాను హైకోర్టుకు వెళ్తానని సిబ్బందికి తెలియజేసినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు అతడిని భారీ భద్రత ఉన్న సెల్‌లో ఉంచామన్నారు. అలాగే అతడిని ఉంచి సెల్‌కు అసాధారణ రీతిలో భద్రత కల్పించామని చెప్పారు. సాధారణ ఖైదీలకు వలే డ్రస్ కోడ్ ఆయనకు ఉందని తెలిపారు. ఆ డ్రస్‌ను ప్రజ్వల్‌కు అందజేస్తామని స్పష్టం చేశారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలుకు కొద్ది రోజుల ముందు హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు చెందిన కొన్ని అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. అదే సమయంలో ప్రజ్వల్ రేవణ్ణ తమపై లైంగిక దాడి జరిపినట్లు పలువురు మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను నియమించింది. దీనిపై సిట్ విచారణ జరిపి.. ప్రజ్వల్‌పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని తేల్చి చెప్పింది. దీంతో బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల కోర్టు అతడికి శాశ్వత జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా.. రూ. 11.50 లక్షల జరిమానా విధించింది.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక భేటీ.. ఎందుకంటే..



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం నాడు సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముగ్గురు ఉన్నతాధికారుల కమిటీ హాజరైంది. తెలంగాణ కేబినెట్‌కు అందించాల్సిన కాళేశ్వరం నివేదికపై ఈ కమిటీ చర్చించారు.

-మిగతా 2లో

# కవిత గురించి మాట్లాడటం వృథా.. జగదీశ్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

-మొదటి పేజి తరువాయి

నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలు, గెలుపునకు తాను బాధ్యుడను అయితే ఓటమికి కూడా తానే బాధ్యుడనని.. పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేయాలని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటించారు. కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో తాను 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృథా అని విమర్శించారు. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు జగదీశ్ రెడ్డి. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కానీ కొంతమంది గెలవలేదు కదా? అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తన దృష్టికి వచ్చి ఉంటే స్పందించేవాడినని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు: కవిత

-మొదటి పేజి తరువాయి

తన మీద వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని పెద్ద నాయకుడి కుట్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు. మరోవైపు.. నల్లగొండలోని ఓ బీఆర్ఎస్ నాయకుడు ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండలో ఆయన ఒక్కడు గెలిచి మిగిలిన సీట్ల ఓటమికి కారణమయ్యాడని మండిపడ్డారు. అలాంటి లిల్లీపుట్ నేత కూడా నా మీద మాట్లాడుతన్నాడని సీరియస్ అయ్యారు. అసలు కేసీఆర్ లేకపోతే ఆ లిల్లీపుట్ లీడర్ ఎవరు? అని ప్రశ్నించారు. అలాగే తెలంగాణలో 72 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వానికి, పోలీసులను అనుమతి కోరాం. ప్రభుత్వం అనుమతి విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నిరాహార దీక్ష అనుమతి కోసం కోర్టుకు వెళ్ళాము.. కోర్ట్ మాకు అనుమతి ఇస్తుంది అనే నమ్మకం ఉంది. గాంధేయ మార్గంలో దీక్ష చేస్తాం. సానుకూల దృక్పథంతో ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతున్నాం. 42 శాతంలో ముస్లింలు ఉన్నారో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.. ఉన్నారా లేదా స్పష్టత ఇవ్వాలి. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. దొంగనే దొంగ అన్నట్టుగా ఉంది బీజేపీ వాళ్ళ ధర్నా..

## అందుకే పాదయాత్ర చేస్తున్నాం..

# మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

-మొదటి పేజి తరువాయి

పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్. మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

# నిక్క తేల్చకుండా పదవిలో కొనసాగుతున్న కడియం శ్రీహరి

**-డాక్టర్ తాడికొండ రాజయ్య-**



ధర్మసాగర్

ఏ పార్టీలో ఉన్నావు అని అడిగితే సరియైన సమాధానం లేక నిక్క తేల్చలేకుండా పదవిలో కొనసాగుతున్న సీనియర్ నాయకులని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి హెద్దేవ చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఖుషి టెంట్ హౌస్ ప్రాంతంలో ఫ్రెండ్షిప్ డే పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్ ఘనంగా అనంతరం పత్రిక సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. సీనియర్ నాయకులని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి విలేకరులు ప్రశ్నించిన ప్రశ్నకు ఏ పార్టీలో ఉన్నానో ఆ పార్టీలోనే ఉన్నాను అని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఇటు బిఆర్ఎస్ కాదు అటు కాంగ్రెస్ కాదు అని చెప్పే ధైర్యం లేక కాకమ్మ కథలు చెప్పుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోనే జిల్లాలోని టాల్ మాన్ 17 సంవత్సరాలుగా క్యాబినెట్ మంత్రిగా ఉన్న, ఎంపీగా ఎమ్మెల్యేగా కొనిసాగానని, ఉపముఖ్యమంత్రిగా కొనసాగినానని అందరూ నన్ను టార్గెట్ చెయ్యకపోతే మరి ఎవరైనా నన్నే టార్గెట్ చేస్తారని మాట్లాడడం సిగ్గు ఉండాలని అసహ్యించుకున్నారు. ఆ స్థాయి నాయకులని చెప్పుకునే కడియం శ్రీహరి తను కనీసం ఏ పార్టీలో ఉన్నాడని చెప్పుకోలేదని, అటు ఇటు కనోళ్లను ఏమంటారు, వారికో ప్రత్యేకత, సమాజంలో విలువలు, గౌరవం ఉన్నాయి. ఆ మాట నేను అనడం లేదు అంతే అని తీవ్ర విమర్శలు చేశారు. కడియం శ్రీహరి సార్ అని పిలిచే వారి అనుచరులు, మనమే పార్టీ పేరు చెప్పుకొని తిరగాలి, పార్టీ ఏది అని ఆయనను అడగాలని వారిని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రానున్నది బిఆర్ఎస్ పార్టీనే అని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కర్ర సోమిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, మాజీ సర్పంచులు మామిడి రవీందర్, నాయకులు బేర మధు, కురుసుపల్లి రమేష్, మాచర్ల సుదర్శన్, ఖుషి సాంబ రాజ్, మహేందర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓట్లు గల్లంతు..తమిళనాడులో ఓటర్ల పెరుగుదల: చిదంబరం

-మొదటి పేజి తరువాయి

రాష్ట్రాల ఎన్నికల నిర్మాణం, ఓటరు సరళిని మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని.. ఇది అధికార దుర్వినియోగంగా ఆరోపించారు. దీన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా వ్యతిరేకించాలన్నారు. బిహార్‌లో 65లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని.. తమిళనాడులో 6.5లక్షల మంది ఓటర్లు పెరగడం ఆందోళనకరమైన చర్యని, చట్టవిరుద్ధమని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజలు శాశ్వతంగా వలస వచ్చారని చెప్పడం వలస కార్మికులను అవమానించడమేనని.. తమిళనాడు ప్రజలు ప్రతినిధులను ఎన్నుకునే హక్కులో ప్రత్యక్ష జోక్యమన్నారు. ఛత్‌పూజ వంటి పండుగల సమయాల్లో వలస కార్మికులు తమ సొంత రాష్ట్రానికి తిరిగి రాగలిగినప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరిగి రాలేరా? అన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు. చిదంబరం ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేస్తూ.. శాశ్వత, చట్టబద్ధమైన నివాసం ఉంటేనే ఏ వ్యక్తినైనా ఓటరు జాబితాలో చేర్చవచ్చన్నారు. వలస కార్మికుల నివాసం బీహార్, వారి సొంత రాష్ట్రంలో ఉంటే, వారిని తమిళనాడులో ఓటర్లుగా ఎలా చేర్చగలరని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాల ఎన్నికల గుర్తింపు, మోడల్‌ను మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం అంశంపై ప్రతిపక్షం పార్లమెంటులో నిరసన తెలుపుతోందని.. దానిపై చర్చకు డిమాండ్ చేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ ఈ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు అని దీన్ని విస్మరించలేమన్నారు. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారనే నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ




నిర్వహించకూడదా? ఓటుహక్కు తొలగింపు అనేది తీవ్రమైన సమస్యని.. అందుకే సుప్రీంకోర్టు ఆయా పిటిషన్లను విచారిస్తోందన్నారు. చిదంబరం సోషల్ మీడియా పోస్ట్‌ను తమిళనాడు సీఎం కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. అయతే, తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసింది ఏంటి? చర్చకు సిద్ధమా?

-మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే, దానిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తమ మాటలు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్లపై మొదటి విడతలో భాగంగా 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయగా, రెండో విడతలో 600 మందికి పైగా, ఆ తర్వాత మిగతా అర్హులకు కూడా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సుమారు 2000 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, నిరుపేదలకు ఇళ్లు లేకపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ? గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేవలం 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధికి, రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే ఈ అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ?గత పదేళ్లలో ప్రతి పథకంలోనూ బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని, ముఖ్యంగా దళిత బంధు, బీసీ బంధు పథకాలలో సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన బాధతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. గత పాలకులలా కాకుండా తమ నాయకుడు అనునిత్యం ప్రజల్లో ఉంటున్నారని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. ?బీఆర్ఎస్ నాయకులు తమ మాటలను అదుపులో పెట్టుకోకపోతే, రానున్న రోజుల్లో ప్రజల నుంచి ఇంకా ఎక్కువ చీత్కారాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికపు రాకేష్, తోపాటు తదితరులు ఉన్నారు.

## ఆ పీఠాన్ని టార్గెట్ చేసుకున్న బీఆర్ఎస్.. అసలు ప్లాన్ ఇదేనా..?

-మొదటి పేజి తరువాయి

సీఎం నుంచి అనేక సవాళ్లు బీఆర్ఎస్‌కు ఎదురవుతున్న క్రమంలో ఆయన సొంత జిల్లాలోనే దెబ్బతీస్తే రాబోయే సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరిగి అధికారంలోకి వచ్చే పరిస్థితులు షురూ అవుతాయని బీఆర్ఎస్ అధిష్టానం యోచిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

**జిల్లా పరిషత్ బరిలో మాజీ ఎమ్మెల్యేలు..?**

నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకొని సత్తా చాటాలనుకుంటున్న బీఆర్ఎస్ ఆ దిశగా పావులు కదుపుతోంది. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో జిల్లా ముఖ్యులతో సమావేశం నిర్వహించిన కేసీఆర్.. తన మనోగతాన్ని బయటపెట్టినట్లు సమాచారం. 20 మంది జడ్పీటీసీ సభ్యులున్న నాగర్ కర్నూల్ జిల్లాలో గతంలో బీఆర్ఎస్ ఆ పీఠాన్ని దక్కించుకున్నది. ఆ సమయంలో కూడా అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జడ్పీ చైర్మన్ ఎస్సీ జనరల్ రిజర్వ్ అయ్యింది. తెలకపల్లి జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించగా ముగ్గురు పిల్లలు ఉన్న కేసులో కోర్టు తీర్పు ఆమెకు వ్యతిరేకంగా రావడంతో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ నుంచి ప్రాతినిథ్యం వహించిన శాంతకుమారికి జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం దక్కింది. అప్పటికే ఆ పదవిని ఆశించిన ఎంపీ రాములు కుమారుడు భరత్‌కు అవకాశం ఇవ్వకపోవడం కారు పార్టీని కుదిపేసింది. చివరకు అప్పటి ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం బీఆర్ఎస్‌ను వీడి అనేక మంది జడ్పీటీసీలు జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అవిశ్వాసాన్ని ప్రకటించి జడ్పీ చైర్మన్ శాంతకుమారిని తొలగించే అవకాశం ఉన్నా మరో ఎస్సీ జడ్పీటీసీ లేకపోవడం కారణంగా శాంతకుమారి ఆమె పదవీ కాలాన్ని పూర్తి చేయగలిగారు. ఇదిలా ఉండగా చైర్మన్ రిజర్వేషన్‌ను బట్టి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు పోటీచేసే అవకాశం ఉంది.

**కాంగ్రెస్ దారి ఎటు?**

జిల్లా పరిషత్‌ను కైవసం చేసుకోవడానికి భారత రాష్ట్ర సమితి వ్యూహాత్మకంగా పావులు కదుపుతుండగా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఓ నిర్ణయానికి రాలేదు. రిజర్వేషన్లు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఏ వర్గానికి అనుకూలంగా వస్తాయి, ఎవరిని ముందు వరుసలో ఉంచి ఎన్నికలను ఎదుర్కోవాలనే అంశంలో ఇతమిద్ధమైన నిర్ణయానికి రాకపోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన అన్ని వర్గాల్లో అనిశ్చితి నెలకొన్నది. జడ్పీ చైర్మన్ పదవిని బీసీలకు రిజర్వ్ చేస్తే జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్‌ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఇటీవల మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలతో డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ ఇటీవల సమావేశం మాత్రం నిర్వహించారు.

# కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక భేటీ.. ఎందుకంటే

-మొదటి పేజి తరువాయి

సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో కాళేశ్వరంపై కమిటీ అందించే నివేదికపై చర్చించనున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఈ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సోమవారం కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.



# భువనగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

భువనగిరి




యాదాద్రి భువనగిరి జిల్లా జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయి, మరో ఇద్దరు గాయపడ్డారు. రాజస్థాన్ చెందిన ఆర్జె ఒకటి జీబీ 3628 నంబర్‌తో ఉన్న లారీ డ్రైవర్ అదుపు కోల్పోయి రోడ్డుపై ఉన్న పాన్ షాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో సురారం, జీడిమెట్లకు చెందిన రామకృష్ణ (35) సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన శిలా మామిడి సాయిలు 30 తీవ్రంగా గాయపడి చికిత్స కోసం హైదరాబాదు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. రామన్నపేట్ మండలంలోని తుమ్మలగూడెం కు చెందిన శివ అనే వ్యక్తి గాయపడ్డాడు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. మృతునితోపాటు అక్కడ ఉన్న పాన్ షాపు టీ స్టాల్ వాహనాలు నుజ్జునుజు అయ్యాయి.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరింత సమాచారం రావలసి ఉంది. క్రేన్ సహాయంతో లారీని అక్కడి నుంచి తొలగించి రాకపోకలు ఇబ్బంది లేకుండా చూశారు

**కలిచివేసిన సంఘటన.**

కన్నుమూసి తెరిచే లోపల అతివేగంగా లారీ దూసుకొరావడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా, మరొకరు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ సంఘటనను చూసిన పలువురికి మనసులను కల్చివేసింది. గాయాల పాలైన వారు వారి బాధలు వర్ణాతితం. వీరు ఇరువురు స్థానిక సంతోష్ నగర్ లో నిర్వహిస్తున్న ఎంగేజ్మెంట్ కు వచ్చారు,. స్వీటు కొనుగోలు కోసం జగదేవ్ పూర్ చౌరస్తాకు వచ్చారు. వారు కార్ పార్కింగ్ పెట్టి స్వీట్ తీసుకోవడానికి వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. మరికొందరు భయాందోళనతో అక్కడనుండి పరుగులు పెట్టారు. గజ్వేల్ నుండి భువనగిరి మీదుగా చిట్యాల కు వెళ్తున్న భారీ వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతోటో లేక నిద్ర మత్తులోనో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం.

**తరచుగా ప్రమాదాలు..**

జగదేవ్పూర్ చౌరస్తా వద్ద ఇటీవల సిగ్నల్ పెట్టిన తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రస్తుతం జరిగిన ప్రమాదం మాదిరిగానే గతంలో తెల్లవారుజామున మున్సిపల్ పారిశుద్ధ కార్మికురాలు రోడ్డు ఊడుస్తున్న సందర్భంలో అతివేగంగా భారీ వాహనం వచ్చి ఢీకొట్టడంతో ఆమె మృతి చెందింది. జగదేవ్పూర్ నుండి ఈ చౌరస్తాకు వచ్చే మార్గము ఎత్తు నుండి పల్లం వైపు ఉంటుంది. సరైన సర్కిల్ లేకపోవడంతో మలుపు తిప్పడంలో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అక్కడ అక్కడ పహారగా ఉండి ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్న అడప దడప ప్రమాదాలు జరుగుతున్నాయి.

**నివారణ చర్యలు చేపట్టాలి..**

భారీ వాహనాలు అతివేగంగా రాకుండా ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టాలి. అక్కడ వాహనాలు పట్టణంలోకి రాకుండా వేరే మార్గం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలి. సర్కిల్ ను పెద్దదిగా చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

# ప్రైవేట్ పాఠశాలల బంద్ ను వెనక్కితీసుకోవాలి బి ఆర్ ఎస్వి డిమాండ్

**-బంద్ చేసిన పాఠశాల పై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం,బి ఆర్ ఎస్వి**

**వేములవాడ, ఆగస్ట్, 03, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలో పత్రిక విలేకరులతో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సంఘం పర్మిషన్ లేకుండా నడుస్తున్న పాఠశాలను బంద్ చేయాలిని పర్మిషన్ వున్న పాఠశాలలు బంద్ కు పిలుపు నివ్వడం సరైన నిర్ణయం కాదుని మా దృష్టికి మూడు రోజుల బంద్ అని వచ్చిందిని ఈ విధంగా బంద్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయడంని మొదటి అసర్నమెంట్ పరీక్షలు జరిగే సమయంలో ఇలాంటి బంద్ ఏంటని వారు ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాల యజమాన్యం ఆలోచించాలని, ఒకవేళ వారు నిరసన తెలుపాలంటే పాఠశాలను బందు చేయకుండా పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం చేయాలన్నారు. అనుమతులేని పాఠశాలల వివరాలను బిఆర్ఎస్వి మద్దతుతో స్థానిక విద్యాధికారికి ఇంతకుముందే ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కాయా కష్టం చేసి వేలాది ఫీజులు కడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని పాఠశాలకు పంపిస్తే ఈ విధంగా బంద్ ల పేరుతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పరిస్థితి ఏంటన్నారు. ఈ బందును వెంటనే వెనక్కి తీసుకోకపోతే బిఆర్ఎస్వి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో నాయకులు తుమ్మల దిలీప్, మహమ్మద్ పర్వేజ్, లింగం రాకేష్, శివ లు ఉన్నారు.



# కేజ్ వీల్స్‌తో రోడ్లను ధ్వంసం చేస్తున్న ట్రాక్టర్లు

**మంచిర్యాల జిల్లా ఆర్సి, తుడుం జితేందర్ "తెలంగాణ పత్రిక" ఆగస్ట్ 3**

జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లను ధ్వంసం చేస్తున్న కేజ్ వీల్స్ ట్రాక్టర్లు.. అధికారులు హెచ్చరించినా పట్టని డ్రైవర్లు... రోడ్డుపై ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో నడవడం వలన మరింత అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ప్రధాన రహదారి కిలోమీటరు నిర్మాణానికి రూ.10లక్షలు ఖర్చు అవుతుంది. ఎవ్వరూ పట్టించుకోరన్న ధీమాతో ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు దెబ్బతిని ప్రయాణానికి పనికి రాకుండా పోతున్నాయి. మరమ్మతులు చేసినా మళ్లీ యథా పరిస్థితే. వీటి దెబ్బకు సింగిల్ రోడ్డు మొత్తం నాశనమయ్యే ప్రమాదం ఉంది. ఈ కేజ్ వీల్స్‌తో ట్రాక్టరు ఒక్కసారి ప్రయాణిస్తే పదేళ్లు ఉండాల్సిన రహదారి రెండేళ్లకే దెబ్బతినిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. గ్రామీణ రహదారులు కేజ్ వీల్స్‌కి దెబ్బతిని ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి. రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడపవద్దని అధికారులు హెచ్చరించినా డ్రైవర్లు పట్టించుకోకుండా వెళ్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వాహన చట్టాల నియమాల మేరకు అసలు రహదారుల పైకి కేజీ వీల్స్ చక్రాలతో రావడానికి అవకాశమే లేదు. గ్రామీణ రహదారులతో పాటు ప్రధాన రహదారులను ధ్వంసం చేస్తున్నారు. రవాణా శాఖ అధికారులతో పాటు రహదారుల శాఖ, పోలీసులు, సంబంధిత అధికారులు సమన్వయంగా స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







# ఫేక్ అటెండెన్స్ వ్యవహారంలో కామారెడ్డి జిల్లాలో దాదాపు 42 మంది ఉద్యోగులు

**కామారెడ్డి జిల్లా, ఆగస్ట్ 03 ( తెలంగాణ దినపత్రిక)**

పంచాయతీరాజ్ శాఖలో ఫేక్ అటెండెన్స్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా బట్టబయలు అయింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 550 మంది పంచాయితీ కార్యదర్శులు హాజరు నమోదు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్టు పంచాయతీరాజ్ శాఖ గుర్తించింది. ఇప్పటికే ఇందులో పలువురిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒక్క జిల్లాలో ఒక్కోరకంగా హాజరు నమోదు ఉన్నతాధికారులను విస్మయానికి గురిచేస్తుంది. పలు జిల్లాలలో అర్ధనగ్నంగా ఫోటో నమోదు అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెడుతూ ఇంకొన్ని జిల్లాలలో ఒక ముందడుగు వేస్తూ తమ పాసుపోర్టు సైజు ఫోటోలు మాత్రమే అప్లోడ్ చేస్తూ హాజరు నమోదు చేసుకున్న ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా దాదాపు 42 మంది ఉద్యోగులు హాజరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఉన్నతాధికారులు గుర్తించారు. హాజరు నమోదు ప్రక్రియలు పలు ఎంపీ వివులకు షోకాజ్ నోటీసులు సైతం జారీ అయ్యాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు 50 మంది ఉద్యోగులు హాజరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఉన్నతాధికారులు నిర్ధారించుకున్నారు. ఇట్టి విషయంలో మంత్రి సీతక్క చాలా సీరియస్ గా ఉన్నట్టు తెలుస్తుంది. ఇలాంటి ఉద్యోగులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఫేస్ రికగ్నిషన్ యాప్ లో ఇలా తప్పుడు అటెండెన్స్ నమోదు చేసిన కానీ ఉన్నతాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అట్టి వారిపై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు సమాచారం. పంచాయతీ కార్యదర్శులు తమ యొక్క హాజరును గ్రామాలకు వెళ్లి డైలీ సానిటేషన్ యాప్ లో ఫేక్ రికగ్నిజేషన్ ద్వారా అటెండెన్స్ వేయాలి. అలాకాకుండా కొన్నిచోట్ల ఫోటో అప్లోడ్ చేస్తూ ఖాళీ కుర్చీలను అప్లోడ్ చేస్తూ తమ హాజరుని నమోదు చేసుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ఉద్యోగుల పట్ల ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది. పంచాయతీ కార్యదర్శి తో పాటు వారి అటెండెన్స్ పర్యవేక్షించాల్సిన ఎంపీఓలు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.



# ప్రభుత్వ సింగరేణికి కోట్ల రూపాయల భారీ నష్టం

**-తెరపైకి బ్రోకర్లు...?!**

**-ఇష్టారీతిగా సర్వేలు.**

**-ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు**

**మణుగూరు ఆగస్టు 3,తెలంగాణ పత్రిక.**

సెంటు భూమి ఖాళీగా కనిపిస్తే చాలు బ్రోకర్లు హువిల్లు ఊరుకుంటూ గద్దల్లా వాలుతున్నారు. ఎవరేమనుకున్నా మా కేటీ అనే పరిస్థితి లో కొందరు పైసే పరమావధిగా భావించే బ్రోకర్లున్నారు. గతంలో మల్లె పెల్లి ఓపెన్ కాస్ట్ లో భూముల సర్వే పారదర్శకంగా నిర్వహించకపోవడం, మధ్య దళారులు కొందరు రెవెన్యూ అధికారుల అండదండలతో బ్రోకర్లు ప్రవేశించి ఒకరికి చెందిన భూమిని మరొకరి బినామీ పేర్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పొందిన వాళ్లు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికీ అసలు సిసలైన భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాకపోవడంతో కోర్టు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహించిన కొందరు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం మణుగూరు ఓపెన్ కాస్ట్ తిర్లాపురం అగ్రహారం రామానుజవరం చెందిన 850 ఎకరాల భూమి కొరకు రెవెన్యూ అధికారులు, సింగరేణి సిబ్బంది సర్వే భూమిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా గతంలో భూ సర్వేలో పాల్గొన్న బ్రోకర్లు ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలో పాల్గొని అధికారులను పక్కదోవ పట్టిస్తూ మళ్లీ బ్రోకర్లు దందా మొదలు పెట్టారు. ఇందుకు సంబంధిత అధికారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని భోజన సమయానికి బిరియాని, భోజనాలు తెప్పించి ఆకలి తీరుస్తూ, వడ్డిస్తూ మచ్చిక చేసుకొంటున్నారని భూ నిర్వాసిత బాధితులు చెప్పుకుంటున్నారు. అయితే

నాలుగు ఎకరాల పొలం ఉన్న ఒక రైతు ని మాయమాటలతో ఒప్పించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం కొంతమంది బినామీలను చేర్చి ఇష్టం వచ్చిన రీతిలో సర్వే చేసి చూపిస్తున్నారు. ఈ తప్పుడు సర్వేల వలన సింగరేణికి గవర్నమెంట్ కి భారీ నష్టం కలిగే అవకాశం లేకపోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ బ్రోకర్లు మల్లేపల్లి ఓసి లో సింగరేణి గవర్నమెంట్ కి భారీ నష్టం కలిగించారని అక్కడివారు మాట్లాడుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రస్తుతం జరిగే సర్వే కూడా అసలైన రైతులకు భారీ నష్టం జరగవచ్చు అని అక్కడివారు చెబుతున్నారు. రైతులు, బ్రోకర్ల ప్రమేయం లేకుండా సాదాసీదాగా పారదర్శకంగా సర్వే నిర్వహించి అసలైన రైతు కు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యత వహించాలని రైతులు కోరుతున్నారు. గతంలో ఈ బ్రోకర్ లు సర్వేలో పాల్గొని అధికారులను ముప్పు తిప్పల పెట్టి బినామీ మీ పేర్లను నమోదు చేయించి రైతుల దగ్గర కోట్ల రూపాయలను దోచుకున్న చరిత్ర ఉందని అక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా గతంలో భూనిర్వశితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మొత్తం వచ్చే విధంగా చర్యలు తీసుకొని, అదేవిధంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలు పారదర్శకంగా నిర్వహించి అసలైన భూనిర్వశితులకు ఆర్ అండ్ ర్ ప్యాకేజీ చెందాలని కోరారు. లేనిపక్షంలో ఏసీబీ అధికారులు, జిల్లా కలెక్టర్, ప్రస్తుతం సర్వేలో పాల్గొంటున్న డిప్యూటీ కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తామని హెచ్చరించారు. "ఆర్ అండ్ ఆర్ పృకేజీ లో నీకెంత? నాకెంత... ? లావాదేవీ ల బాగోతం త్వరలో.,






# సింగరాజుపల్లి పిఎస్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ అంబటి అంజయ్య మాట్లాడుతూఎలాంటి రక్త సంబంధం లేకపోయినా ,కులమతాల ప్రసక్తి లేకుండా కష్టం, సుఖం, మంచి, చెడు, ఆపద సమయంలో ఆదుకునే అపురూప సంబంధమే స్నేహమని, స్నేహితులని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి సోమలక్ష్మి పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న

# మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక. 03/08/2025**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన బండి రాములు తల్లి ఎల్లవ్వ మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మేకల రవి,నాగరాజు,దాసోజు కృష్ణమూర్తి,సిద్దిరములు,శ్రీను, వెంకటేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కవ్వాల్ లో ఉపాధి హామీ పనులపై గ్రామసభ



**జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామపంచాయతీలో ఈజీఎస్ పనులపై గ్రామసభ నిర్వహించనున్నామని పంచాయతీ సెక్రెటరీ విశ్వ తెలిపారు. కవ్వాల్ గ్రామంలో చేసిన ఉపాధి హామీ పనులపై సోమవారం ఉదయం 9 గంటలకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో పనులపై ఆడిట్ గ్రామసభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై గ్రామ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన ఎస్సై కి మర్యాదపూర్వకంగా కలిసిన

# మండల యువ నాయకుడు దత్తు పటేల్

**తెలంగాణ పత్రిక ఆగస్టు 03**

రాయికోడ్ మండల బిఆర్ఎస్ మండల యువ నాయకులు దత్తు పటేల్ నూతన ఎస్సై చైతన్య కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




# వాకింగ్ గ్రౌండ్ సమస్యలు పరిష్కరిస్తా

**-ఎమ్మెల్సీ అంజిరెడ్డి-**



**సంగారెడ్డి ఆగస్టు 03(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనకాల భాగంలో ఉన్నటువంటి వాకింగ్ గ్రౌండ్ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి హామీ ఇచ్చారు. గ్రౌండ్ లో ఆదివారం ప్రజలతో ఆయన మాట్లాడారు. వాకింగ్ కి వచ్చినటువంటి ప్రజలతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకొని ఓపెన్ జిమ్ పరికరాలు పాడయ్యాయని ఎమ్మెల్సీ అంజిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన గ్రౌండ్ పక్కన చెత్త వేస్తున్నారు చెత్త వేయకుండా చూసుకోవాలని గ్రౌండ్ను బాగా చూసుకోవాలని ప్రజలు తెలిపారు ఎమ్మెల్సీ అంజిరెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్థానికులు అందరూ చెప్పడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడడంతో పరిష్కారం అవుతాయని చెత్త వేయకుండా చూసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆయన ప్రజలకు తెలపడం జరిగినది. రోజు వాకింగ్ చేసుకునే వారందరూ ఇబ్బంది పడకుండా ఒక గంట సేపు వాకింగ్ చేసుకోవాలని ఆయన సూచించడం జరిగినది. ఓపెన్ జిమ్ పరికరాలను కూడా గ్రౌండ్లో ఏర్పాటు చేసే పనిలో ఉన్నామని ఆయన మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

# ఆసరాలో ఆటంకాలు



**గుండాల, తెలంగాణ పత్రిక:**

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు చేనేత, గీత కార్మికులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు ప్రతినెల పంపిణీ చేసే ఆసరా పింఛన్లలో ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ముఖ గుర్తింపుతోనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంకు శ్రీకారం చుట్టింది.కానీ ఆధార్ కార్డులో చిరునామా, ఫోటో అప్డేట్ వంటి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతు లబోదిబోమంటున్నారు. వేలిముద్రలు పడని వికలాంగులు, వృద్ధులు సైతం పోస్ట్ ఆఫీస్ వద్ద భారలు తీరుతు బెంబేలెత్తిపోతున్నారు . పెన్షన్ల పంపిణీలో పాత విధానాన్ని కొనసాగించాలని మండల ప్రజలు, లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

भारतीय डाक Indian Post

## చెరువు ఆక్రమణ పై వినతిపత్రం అందించిన వేల్పుల లింగయ్య యాదవ్



**నూతనకల్,ఆగష్టు 3(తెలంగాణ పత్రిక)**

నూతనకల్ మండలం,మాచనపల్లి గ్రామంలో చెరువును (ఊడుగుల కుంటను)బీ కొందరు అక్రమార్కులు ఆక్రమించుకొని, అనధికారికంగా రోడ్డు ఏర్పాటు చేయటం వలన,గత సంవత్సరం వచ్చిన వర్షాలకు చెరువు కట్ట తెగి ప్రాణాలు పోతాయి అనే భయాందోళనలతో గ్రామ ప్రజలు బిక్కు బిక్కు మంటూ నిద్ర హారాలు మాని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడిపినారు కనుక సంబంధిత అధికారులకు తేది:09/06/2025 గ్రీవెన్స్ రోజు మరియు 27/06/2025 న నూతనకల్ తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినప్పటికీబీసంబంధిత అధికారులునేటికి స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు కావునబీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అట్టి చెరువు ఆక్రమణకు గురికాకుండా మొత్తం చెరువు విస్తీర్ణం ఎంత అని వెలికితీసి అట్టి చెరువు హద్దు చుట్టూ కందకం ఏర్పాటు చేసి వాణమహొత్సవంలో భాగంగా గ్రామ ప్రజలకు, పశుపక్ష్యాదులకు ఉపయోగపడేలా కలప మరియు ఫల వృక్షాలు నాటించి వాటిని సంరక్షించి భావి తరాలకు వారసత్వ సంపదగా ఇచ్చే విదంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని సామాజిక కార్యకర్త వేల్పుల లింగయ్య యాదవ్ విజ్ఞప్తి మరియు డిమాండ్ చేసారు

## స్నేహబంధం అనేది జీవితానికి నిలువెత్తు ఉదాహరణ

**-వాసరి రవి**

**-రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు**



**రాయికల్ఆగస్టు 3(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రతినిధులు పరస్పరం ఫ్రెండ్‌షిప్ బాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ, "స్నేహబంధం అనేది జీవితానికి నిలువెత్తు ఉదాహరణ. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి స్నేహితులు అవసరం. మంచి స్నేహితుడు ఉండటం ఒక్కటే జీవితాన్ని మారుస్తుంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,వాసం లింబాద్రి, బొంగోని శ్రీనివాస్, సింగని శ్యాంసుందర్,కళ్లెం శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మామిడి పల్లి లక్ష్మణ్,తీగుళ్ల గోపాల్ రెడ్డి,రసూల్,గన్నవరం గంగాధర్,ఇమ్మడి విజయ్, గంట్యాల ప్రవీణ్ కుమార్, రషీద్,ఉరుమడ్ల సంజీవ్, గట్టుపెల్లి నరేష్ కుమార్,దుగ్యాల రమాపతి రావు,షాకీర్ పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు



**ఆమనగలు ఆగస్టు 3 తెలంగాణ పత్రిక**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి కేక్ కటింగ్ చేయడం జరిగింది. స్నేహితులు మనల్ని అర్థం చేసుకునే మనకు అండగా నిలిచే వారికి కృతజ్ఞతలు తెలియజేసే పవిత్రమైన రోజుది అని కొందరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురు వెంకటేష్ మరియు నాయకులు జాంగిర్ బాబా, షాబుద్దీన్ సత్యం, రాజేష్, రాజేందర్, బుచ్చయ్య, జగన్ ,యాదయ్య, అస్గర్ అలీ, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుక

**వేములవాడ,ఆగస్టు,03,తెలంగాణ పత్రిక.**



నిజమైన స్నేహం భాష లేనిది. బంధం ఉన్నది . సృష్టిలో అతి మధురమైనది. జీవితంలో మనిషి మరువలేనిది. స్నేహం ఒక్కటే. నీతో స్నేహం అంటే మాటల్లో చెప్పలేని మధురమైన అనుభూతి. నీ కన్నీటిలో. నా బాధని. నవ్వులో నా ప్రాణం-స్నేహం. అంటే ఈ అనుబంధం. ఎప్పటికీ నీడలా తోడు. చీకటి పడితే మన నీడే మనల్ని విడుతుంది. కానీ స్నేహం. ఎప్పుడూ మనతోనే ఉంటుంది. స్నేహం చేసి మరువకు. మరిచే స్నేహం ఎన్నటికీ చేయకు. నీతో ఉన్న ఈ బంధం నా జీవన గమనం. ఒకసారి ఓటమి కూడా మేలు చేస్తుంది. నిజమైన మిత్రులు ఎవరు నీకు తెలిసేలా చేస్తుంది.. స్నేహితుల రోజు శుభాకాంక్షలు. మదిలోని మంచితనానికి మరణం లేదు. ఎదురు చూసే హృదయానికి ఓటమి లేదు. అనుక్షణం తపించే స్నేహానికి అవధులులేవు. స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు. స్నేహానికి రూపం లేదు. కులం. లేదు మతం. లేదు. అది ఒక అమూల్య బంధం. బంగారం కన్నా విలువైనది. మాటలు లేకుండానే మనసు అర్థం చేసుకునే బంధం. అదే నిజమైన స్నేహం. స్నేహమంటే గుండెలో ఒక చిన్న ఇల్లు. నీతో ఉంటే ఆ ఇల్లు ఎప్పుడు వెలుగుతో నిండి ఉంటుంది. స్నేహానికి కులం లేదు అని అన్నరు.

# యోగాతో మానసిక శారీరక దృఢత్వం







**-బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**

**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో**

ఇందూర్ నగరం వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం 4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోదీ అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయ స్థాయిలో యోగకు గుర్తింపు వచ్చిందని అన్నారు."నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చు అన్నారు.. తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగాకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్యం అభివృద్ధి చెందుతుంది అన్నారు ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తున్న ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ ఆరోగ్య యోగ కేంద్రం ద్వారా స్థానికులకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిపుణులైన యోగ గురువుల నేతృత్వంలో ప్రతిరోజూ నిర్వహించనున్న ఈ శిక్షణలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచరెడ్డి లావణ్య, లింగం యోగ గురువు రంజిత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల కష్టాలు పట్టించుకోలేని స్థితిలో ఎలక్ట్రిసిటీ మున్సిపాలిటీ అధికారులు

**తెలంగాణ పత్రిక జిల్లా (ఆగస్టు 03) ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో.**

, 58వ డివిజన్ రమణ గుట్ట పరిధిలో ప్రభుత్వ స్థలం ఆక్రమణ, సిసి రోడ్డు పనులకు మరియు కరెంట్ పోల్ ఏర్పాటుకు ఆటంకం ముత్యం తిరుపతమ్మ %ఴ/శీ% సత్యనారాయణ, నివాసం: డోర్ నం 11-10-809/25/2/A/1,ఖమ్మం అర్బన్. మా ఇంటి ఎదురు వైపున ఉన్న ప్రభుత్వ చెరువు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, ప్రభుత్వం అందించిన 80 గజాల స్థలాన్ని మించి సుమారు 140 గజాలలో ఇల్లు నిర్మిస్తున్నారు,ఈ పరిణామాల మధ్య, మా ఇంటి వద్ద సిసి రోడ్డు పనులు మరియు కొత్త కరెంట్ పోల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న కరెంట్ పోల్ సుమారు 50 మీటర్ల దూరంలో ఉండటంతో, మా మీటర్ కనెక్షన్ హైటెన్షన్ వైర్ల సమీపంగా ఉండటం వల్ల ప్రమాదం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో, నేను డిమాండ్ డ్రాఫ్ట్ (?15,150/-) చెల్లించి కొత్త కరెంట్ పోల్ కోసం దరఖాస్తు చేశాను. కరెంట్ సిబ్బంది వచ్చి గుర్తింపు మార్కింగ్ చేశారు మరియు సిసి రోడ్డు అనంతరం పోల్ వేస్తామని తెలియజేశారు అయితే, అక్కడి కొంతమంది అక్రమంగా నిర్మాణం చేపట్టిన వ్యక్తులు సిసి రోడ్డు మరియు కరెంట్ పోల్ మేము సూచించిన ప్రదేశంలో వేయకుండా తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు,వారు మాకు మరియు కరెంట్ శాఖ సిబ్బందికి అడ్డుపడటమే కాకుండా, బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారు. ఈ మార్గంలో సిసి రోడ్డు మరియు కరెంట్ పోల్ ఏర్పడితే దాదాపు 10 కుటుంబాలు లబ్ధి పొందుతాయి కరెంటు ఏఈ సూచన మేరకు ఈ ఫిర్యాదును మీ దృష్టికి తీసుకువచ్చి , వెంటనే తగిన చర్యలు తీసుకొని , సిసి రోడ్డు మరియు కరెంట్ పోల్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకుల బంధువులు

**-మద్దతుదారులకే ఇండ్లు కేటాయించారు**

**ఆగస్టు 3 తెలంగాణ పత్రిక**

వేములవాడ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకుల బంధువులు మద్దతు దారులకే ఎడ్లు కేటాయించారు.పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో కచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తాం. నిర్మాణం సగంలోనే ఉండగా కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరికాదు.మీకు నిరుపేద ప్రజల పట్ల ప్రేమ అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే మేము పూర్తిస్థాయిలో సాగతించే వాళ్ళం.ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవక జరిగాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదు.అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పంచల్సి ఉండేది.అధికారులు కూడా ఇందులో తప్పులు చేశారు.తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సి ఉంటుంది. నిరుపేదల పక్షాన కచ్చితంగా నిలదీస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వేములవాడ పురపాలక సంఘం పరిధిలో 28- 12- 2023 నుండి 6- 01- 2024 వరకు దరఖాస్తులను స్వీకరించాం. వచ్చిన దరఖాస్తులను 21- 01- 2025 నుండి నాలుగు రోజులపాటు వార్డుల వారిగా సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించిన విషయం మరిచారా.ఒక్కో వార్డులో 60 నుంచి 70 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం వార్డుకు ఇందిరమ్మ కమిటీ ద్వారా ఐదుగురిని ఎంపిక చేయడం మిగతా వారిని ఎలా సర్దుబాటు చేస్తారనేది ప్రజలను గందరగోళాన్ని గురిచేస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల న్యాయం చేకూరి విధంగా చేపట్టాల్సిన ఇండ్ల పంపిణీలో పూర్తిగా ఇందిరమ్మ కమిటీల ద్వారా చేయడం వారి సొంత ప్రయోజనాల కోసం చేసినట్లుగా ఉందని ఆరోపణ.పురపాలక సంఘం పరిధిలో అనేకమంది నిరుపేదలు ఉంటే కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో పక్షపాతంగా వ్యవహరించారు.నిలిచిన 20 మాసాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో కనీసం ఒక అభివృద్ధి ఒక్కటి కూడా వేములవాడ పురపాలక సంఘం లో కనిపించడం లేదు.అభివృద్ధి పేరుతో ప్రధాన రహదారులకు కూల్చిన వాటిని కూడా 50 రోజులుగా తొలగించ లేదంటే మీ




పనితనం తెలిసిపోయింది.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ సహకారంతో మున్సిపల్ చైర్మన్ చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. ప్రెస్ మీట్ ల మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, పర్వేజ్, రాకేష్ , సాయి, రఫీక్, దిలీప్ తదితరులు ఉన్నారు.

# శ్రీ లికోటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**-ఆలయ కమిటీ అధ్యక్షులు పుదారి రమేష్ కి శు భాకాంక్షలు తెలిపిన మంత్రి**

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోటి లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**వెల్గటూర్ ఆగస్టు 03(తెలంగాణ పత్రిక)**

వెల్గటూర్ మండలం కోటిలింగాలలో ప్రసిద్ధ కోటి లింగేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రోజు సందర్శించారు.అనంతరం నూతనంగా ఏర్పడిన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, చైర్మన్ మరియు కమిటి బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి కమిటీ సంపూర్ణ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అదేవిదంగా కమిటీ అధ్యక్షులు గా పుదారి రమేష్, ధర్మకర్తలు, గుమ్ముల వెంకటేష్, బుద్దె రవి,రాపాక రాయకోటి, గొనె రాజిరెడ్డి, దేవి లావణ్య,



మెరుగు శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,మద్దుల గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,మెరుగు మురళి, సందీప్ రెడ్డి, కుసా లక్ష్మణ్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, మెరుగు నరేష్, శ్రీకాంత్ రావు, మ్యాకల సంతోష్,నేరెళ్ళ రమేష్, తీర్థల రఘు, మన్నే జితేందర్,దావుల శశి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# హనుమాన్ ఆలయం లో అన్నదానం

**వాంకిడి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):-**

మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం లో శ్రావణమాస రెండో శనివారం సందర్భంగా మండల కేంద్రంలోని గంగపుత్రుల ఆధ్వర్యం లో అఖండ భజన (ఎక్కా)ను నిర్వహించారు. ఈ అఖండ భజన శనివారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు ప్రారంభమై, ఆదివారం పన్నెండు గంటల వరకు ఇరవై నాలుగు గంటల పాటు కొనసాగింది. మహిళలు మంగళ హారతులతో చేరుకొని,స్వామి వారికి నైవేద్యాలు, ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామ ప్రజలు అందరు కలిసి



మెలసి సహా పంక్తి భోజనాలు చేశారు. దాంతో ఒక్కసారి ఆలయ ప్రాంగణం అంత పండగ వాతావరణం నెల కొన్నది. ఈ కార్యక్రమంలో , వాంకిడి సహకార సంఘం చైర్మన్ జాజోరె పెంటయ్య ,కుల పెద్దలు బావునే రామ, డోకే మొండి, బావునే నాందేవ్, టెంకే భీమా, బోయిరే నాగు, డోకె



దుర్గాజీ, బావునే మొండి, బోయిరే మాధవ్, విభూతి శివశంకర్, సదాశివ్, శ్రీధర్ మరియు గ్రామం లోని హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభం లబ్ధిదారుల్లో హర్షం





**-భాస్కరపురంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 3

అన్నపురెడ్డిపల్లి మండలం భాస్కరపురం గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్ణంగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో మిగిలిన నిర్మాణాలు పూర్తి చేయించి ఈరోజు లబ్ధిదారులకు అందజేశారు ఇళ్ల ప్రారంభంతో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరింది ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ,భగత్ సింగ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన లాకావత్ సుధాకర్ నాయక్

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గల కొత్తగూడ, భగత్ సింగ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాకావత్ సుధాకర్ నాయక్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా మల్యాల రాజం, కొండు కురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి నాగుల రాజన్న, క్యాషియర్ దుర్గం వినోద్,ప్రచార కార్యదర్శి బాణావత్ నీలయ్య వీరిని కూడా కొత్తగూడ, భగసింగ్ నగర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని గ్రామ ప్రజలు అభినందించారు.

## ధర్మసాగర్ బి ఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధిగా

**-బేరె మధుకర్-**

ధర్మసాగర్ ఆగస్టు 3( తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బేరె మధుకర్ ను ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా బేరె మధుకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో నన్ను గుర్తించి ఈ పదవి అప్పగించినందులకు స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను నమ్మి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు కష్టపడి పని చేసి ధర్మసాగర్ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల జిల్లా బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం విజయవంతం చేయాలి

**-గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం.**
**-మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**-కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకు వెళ్ళాలి.**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 3( తెలంగాణ పత్రిక).

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల మూడు నాలుగు తేదీన కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి (బిజెపి- ప్రతి ఇంటికి) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వీణవంక మండలంలోని బేతిగల్ లో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3 - ఆగస్టు 4, 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి- ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే'ఘర్ ఘూర్ బిజెపి ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని , ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని ,స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు. ఈ ప్రోగ్రాం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలన్నారు. మోదీ మిమ్మల్ని ఆశీర్వదించమని పంపారు, అనే భావనతో ప్రచారం చేపట్టాలని సూచించారు. మద్దతు తెలిపేందుకు 92400 15366 అనే మిస్డ్ కాల్ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇది కేవలం ఓ ప్రచారం కాదని ,ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుందని , ఈ వివరాలన్నింటి నీ ప్రజలకు తెలియజేస్తామన్నారు .తెలంగాణలో మార్పు రాలే... బతుకులు మారలే... అనే నినాదంతో ప్రజల మధ్యలోకి వెళుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి కుటుంబంలో ఓ గోస ఉందని, నిధుల్లేక చాలామంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ,కౌలు రైతుల బాధ వర్ణనాతీతం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలనీ, ముస్లింలను కలిపి బీసీలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా భారతీయ



జనతా పార్టీ - నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్రామాలలో ఎలాంటి వివక్షత లేకుండా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరిస్తారని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాల నుంచి మొదలుకొని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల విస్తరణ వరకు అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. "అంత్యోదయ" లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి బియ్యం అందిస్తున్నారు. తాజాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసి రైతు కుటుంబాలను ఆదుకుంటుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. "గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం" అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కుల సంపత్ రావు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాడుగురి సమ్మిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు సిలువేరు గణపతి,రామిడి ఆదిరెడ్డి,ఆరిచర్ల రాజు , దాసరి భాస్కర్,ముత్యాల రవీందర్ మడికొండ వెంకన్న ఉడుత కుమార్, పెద్ది మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, దేవాల్ రెడ్డి, నాని, మధునయ్య బూత్ అధ్యక్షుడు ఐలయ్య,మడ్డి శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులతో పాటు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల అస్తులను జప్తు చేయాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్**

కరీంనగర్ టౌన్,ఆగస్టు3(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హాజరైన అయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నుండి గత బిర్ఎస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న అధికారులు,అవినీతికి పాల్పడ్డారని కాళేశ్వరం ప్రాజెక్టు,మేడిగడ్డ,అన్నారం, సుందిల్ల ప్రాజెక్టుల అవినీతిలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు, అప్పట్లో ఉన్న ఎస్ కే.జోషి. అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యిదర్శి, కేసీఆర్ అదనపు కార్యిదర్శి స్మితా సబర్వాల్, నాటి ఈఎస్ న్ పి మురళీధర్, నాటి సీఈ హరిరామ్,ఎస్ వెంకటేశ్వర్లు, కే సుధాకర్ రెడ్డి, ఓంకార్ సింగ్, ఇతర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల అస్తులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జప్తు చేసుకుని రాష్ట్ర ప్రజలకు పంచిపెట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బిర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక అవినీతికి పాల్పడిన వారిని అరెస్టు చేసి జైలులో పెంటండి అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి డిమాండ్ చేశారు. ప్రజల డబ్బుతో బిర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు, అవినీతి సొమ్మును కూడ పెంటారని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విచారణకు సంబంధించిన వివరాలు ప్రజలకు తెలిసేలా జిల్లాలో కలెక్టరేట్ ఎదుట అవినీతి అధికారుల ఫోటోలు పెట్టి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు అవినీతి అధికారులను అరెస్టు చేసి, అస్తులను జప్తు చేసిన డబ్బులు,భూములను నిరుపేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. వెంటనే అవినీతి అధికారులను, రిటైర్మెంట్ తీసుకున్న అధికారులను అరెస్టు చేసి వారికి



సంబంధించిన అస్తులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జప్తు చేసుకోవలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్, పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు జే లలిత,పార్టీ కార్యకర్తలు ఎల్లయ్య, గందే కోమురయ్య ముదిరాజ్, అశోక్, శ్రీనివాస్, కవిత మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 3( తెలంగాణ పత్రిక).



ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి నాట్లు వేస్తున్న సమయంలో తగినంత యూరియా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన గురవుతున్నారని వెంటనేసరిపడాయూరియాఅందుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. క్యూ లైన్ లో నిలబడి ఆధార్ కార్డు జిరాక్స్ ఇస్తేనే ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారని ఇవి రైతు సేద్యానికి ఎలా సరిపోతాయనిప్రశ్నించారు. యూరియాతోపాటు ఇతరత్రా రైతుకు ఉపయోగం లేని కాంప్లెక్స్ ఎరువులను అంటగడుతున్నారన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని రైతు సేద్యానికి సరిపడే యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఇదే అదునుగా కొందరు డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలకు విక్రయిస్తున్న డిస్ట్రిబ్యూటర్ల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు.

## చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల నిర్వహణపై తీవ్రంగా ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె

**-హెచ్ఎమ్ తో పాటు హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధుల నుంచి తొలగింపు వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు ఆదేశం**



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 2



దమ్మపేట మండలం చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వాహణపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు ప్రధాన ఉపాధ్యాయులుతో పాటు హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా విద్యార్థుల రిజిస్టర్ లో అవకతవకలను గుర్తించి పద్ధతి మార్చుకోవాలని ఇదే చివరి అవకాశమని హెచ్చరించారు అలాగే మెనూ ప్రకారం భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు సరుకులు వాడితే తమరిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు నాసిరకం కూరగాయలు అందించే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధికారులకు తెలిపారు హాస్టల్ నిర్వహణ సరిగ్గా లేదని నేను మళ్ళీ వచ్చేసరికి అన్ని విషయాలు మెరుగుపరచాలన్నారు ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చవద్దని హెచ్చరించారు.

## అంతిమయాత్ర వాహనం చక్రాలను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు



దేవరుప్పుల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన దేవరుప్పులలోని పల్లె ప్రకృతి వనం వద్ద పార్కింగ్ చేసి ఉన్న అంతిమయాత్ర వాహనం టైర్లు నాలుగు ఇంటిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. పల్లె ప్రకృతి వనం వద్దకు పనిచేయడం కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లగా వాహనాన్ని చూసేసరికి నాలుగు టైర్లు లేవు. దీంతో వారు అవాక్కయ్యారు. వెంటనే ఎంపీడీవో సురేష్ కుమార్, ఎస్సై సృజన్ కుమార్ కు సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు వాహనం వద్దకు వచ్చి పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతిమయాత్ర వాహనం దేవరుప్పులకు కేటాయించగా అప్పటి పాలకుర్తి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామంలో మృతి చెందిన వారి అంతిమ సంస్కారాలతో పాటు ఇతర గ్రామాలకు కూడా ఈ వాహనం ఉపయోగపడుతుంది. అంతిమ యాత్ర కోసం ఉపయోగపడే వాహన చక్రాలను సైతం దొంగలు వదలకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహన చక్రాలన్ని ఎత్తుకెళ్లిన దొంగలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

పరకాల నియోజకవర్గం ఆగస్టు 3 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండల కేంద్రం లో మరణించిన చినగారి భాస్కర్ అంత్యక్రియల సహాయార్థం , మన గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీ నారాయణ సార్ మానవత్వంతో స్పందించి పంపిన రూ5000/-ల నగదును మృతుని భార్యాపిల్లలకు అందజేయడం జరిగింది . ఈకార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ , కత్తి వెంకటేశ్వర్లు , బోడకుంట్ల ప్రభాకర్ , గ్రామ పెద్దలు పొగాకు కిష్టయ్య, స్థానికులు ఇనుముల ప్రభాకర్, పోలీసు కానిస్టేబుల్ చినగారి దేవదాసు , పిఈటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తాం

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరుష హనుమాండ్లు వెల్లడి**

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3(తెలంగాణ పత్రిక)

మేం ఎంతో మాకు అంత వాటా ఇవ్వాల్సిందేనంటూ బీసీ నినాదంతో దేశాన్ని అట్టుడికి ఇస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరుష హనుమాన్లు వెల్లడించారు. సిరిసిల్లలో ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పర్ష హనుమాన్లు మాట్లాడారు. ముందుగా ఈనెల 7న గోవాలో జరిగే ఓబీసీ పదవ మహాసభ విజయవంతం చేయాలని పిలుపు ఇస్తూ ముద్రించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1990 ఆగస్టు 7న మాజీ ప్రధాని వీపీ సింగ్ మొదటిసారిగా మండల కమిషన్ సిఫార్సులు అమలు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అందుకే అదే రోజున జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో బీసీలు అని చెప్పుకునేందుకు బీసీ లందరూ జంకే వారిని ఈరోజు బిసి అనే సగరువంగా చెప్పుకునే రోజులు వచ్చాయంటే అది బీసీ ఉద్యమాల వల్లనే అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో ఢిల్లీలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో మడమ తిప్పకుండా పోరాటం చేస్తేనే తెలంగాణలో బీసీ కులగనన జరిగిందన్నారు. దేశంలో జాతీయ జన గణనలో కులగణన చేయాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని హనుమాన్లు గుర్తు చేశారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లులు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ములుగుతున్నాయని వాటిని సాధించుకొని తీరుతామని ప్రకటించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్ర బడ్జెట్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోట బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.



ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్, జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్రెడ్డి, బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్, నాయకులు బోయిన శ్రీనివాస్, బస్సు ప్రసాద్, దుబాల కొండయ్య, తడక విఠల్, కోవడం రవీందర్, అర్సనపల్లి శ్రీనివాస్, సామల తిరుపతి, బూర ఆంజనేయులు, ఇల్లంతకుంట తిరుపతి, రవీందర్, కంచర్ల రాజు, కందుకూరి రామా గౌడ్, సామల శ్రీనివాస్, రా పెల్లి సురేష్ పాల్గొన్నారు.

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం



**-రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం**
**-తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం**
**-3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా**
**-పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు**
**-3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి**
**-రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి**
**-రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 3 ( తెలంగాణ పత్రిక )

గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునెలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హార కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు.అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో లిమంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని అన్నారు.



సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని తుమ్మడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు.గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానిరేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ,ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామన్నారు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూమహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు



చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**-కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**



మల్లాపూర్ ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)

స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ఆదివారం మాట్లాడారు. మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్, మల్లాపూర్, వాల్గొండ, పాతదామరాజు పల్లి , గ్రామాలలో పలు సంఘాలకు కోసం ఎంపీ ల్యాండ్స్ నుండి నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను ఆయా సంఘాలకు అందజేశారు, మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, మల్లాపూర్ బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, నాయకులు లవంగ శివ గజ్జి శ్రీను కాంతయాచారి మామిడాల గంగాధర్ వాకిడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల పై దౌర్జన్యాన్ని ఆపాలి

**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్.**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



శనివారం ప్రగతి నగర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేద ప్రజలు, చిరువ్యాపారుల పై చేసిన దౌర్జనానికి వ్యతిరేకంగా ప్రగతి నగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నోరులేని పేద ప్రజలు, చిరువ్యాపారాల పై మున్సిపల్ అధికారులు చేసిన దౌర్జన్యాన్ని సిపిఐ పార్టీగా పూర్తిగా ఖండిస్తున్నామనిఅన్నారు. ఒక వైపు రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్లు రోడ్డు పై అడ్డంగా బైక్ లు, కార్లు పెట్టినా వైన్స్ షాప్ ల ముందు పార్క్ చేసినా పట్టించుకొని మున్సిపల్ అధికారులు, ఎక్కడో చెట్టు చాటున చిరువ్యాపారులు తోపుడు బండ్లు, చిన్న షాపులు పెట్టుకొని పండ్లు, పువ్వులు అమ్ముకుంటే వారి పై దౌర్జన్యం చేస్తారని అన్నారు. రాజీవ్ గృహ కల్ప నుండి రాజధాని స్కూల్ కి వెళ్లే దారిలో సర్వే నెంబర్- 90,94 కొత్తగా రోడ్డును ఆక్రమించుకొని కమర్షియల్ షాపులు ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నా పట్టించుకోవట్లేదని, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. చిరువ్యాపారుల పై దండెత్తి మరీ హడావుడిన వచ్చి కూల్చివేతలు చేస్తారని విమర్శించారు. చిరు వ్యాపారుల పై చేస్తున్న దౌర్జన్యాన్ని వెంటనే ఆపాలని లేని పక్షంలో చిరువ్యాపారులని ఐక్యం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గండిమైసమ్మ లో ఆర్ కె ఎంటర్ప్రైసెస్ ప్రారంభించిన

**-కూన శ్రీశైలం గౌడ్-**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గండిమైసమ్మ లో సింగులూరి రాంబాబు గారి ఆహ్వానం మేరకు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ఆర్ కె ఎంటర్ప్రైసెస్ ను ప్రారంభించారు. అనంతరం ఆర్ కె ఎంటర్ప్రైసెస్ యాజమాన్యాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ కె ఎంటర్ప్రైసెస్ రానున్న కాలంలో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగూలూరి రాంబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సాధనందం, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి కోటేశ్వరరావు, ఇబ్రహీం ప్రసాద్ రెడ్డి, బాలరాజ్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత సున్నం రాజయ్య ఆశయాలు కై పని చేయాలి



పినపాక,, ఆగష్టు 03(తెలంగాణ పత్రిక)

సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య ఐదవ వర్ధంతి వేడుక శ్రామిక భవన్ సిపిఎం కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు. నెల్లూరు నాగేశ్వరరావు . ఎస్ వెంకట్ రావు పూలమాలేశారు సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ సున్నం రాజయ్య భద్రాచలం ఎమ్మెల్యేగా మూడుసార్లు పనిచేశారని ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ఆదివాసుల సమస్యలు . ఇతర పేదల సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తిన నాయకుడని ప్రజల కలిసిపోయే నాయకుడిగా ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తూ అప్పుడు ప్రభుత్వాలపై ఎమ్మెల్యేగా రాజీలేని పోరాటం చేశారని మణుగూరుప్రాంతానికి కూడా పోడు ఇతర సమస్యలతో బాధపడుతున్నటువంటి ప్రజలకు అండదండలు ఇచ్చాడని అటువంటి మహానాయకుడు వర్ధంతి కార్యక్రమం మన మణుగూరులో నెరవేర్చుకోవడం చాలా గొప్పదని రాజయ్య గారి స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. గద్దల శ్రీనివాస్ మణుగూరు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న. పిట్టల నాగమణి. పార్టీ మండల కమిటీ సభ్యులు కోండ్రు గౌరీ. తోట పద్మ.సి ఐ టి యు నాయకురాలు. బండారి సారిక. పార్టీ సభ్యులు కమలమ్మ ముత్యాలు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి వారి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలి

**-మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్-**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో పలు దేవాలయాలలో నిర్వహించిన భోనాల వేడుకలకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ముఖ్యఅతిధులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజుల సుజాత, రవి కిరణ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, యువ నాయకులు ఆనంద్ రెడ్డిమేకల మధుసూదన్, పూజారి, కాదరయ్య,సలీం, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ డబ్బులను విద్యాలయాల్లో ఫిక్స్ డిపాజిట్ చేసిన విశ్రాంత ఉద్యోగి

**-ప్రతి ఏటా వచ్చే వడ్డీతో టాపర్స్ కు నగదు బహుమతి ఇచ్చేలా ఏర్పాటు**

**-పురిటి గడ్డపై ప్రేమతో ముందుకొచ్చిన కుసుమ మల్లేశం**

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఒకప్పటి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను నేడు కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలగా అందరికీ సుపరిచితం. తాను చదివిన పాఠశాలకు భారీ మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించిన కుసుమ రామయ్య పెద్ద కుమారుడు కుసుమ మల్లేశం తండ్రి బాటలో తాను సైతం తన పురిటి గడ్డ రుణాన్ని తీర్చుకోవలని సంకల్పించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఏఈ గా పదవి విరమణ పొందిన మల్లేశం తనకొచ్చిన పెన్షన్ లో కొంత మొత్తాన్ని సిరిసిల్ల లోని తాను సెలెక్ట్ చేసుకున్న ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రతి ఏటా పారితోషికంగా విద్యాలయాలలో టాపర్స్ గా నిలిచే వారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. సిరిసిల్లలో ఉన్న విద్యాలయాలలో ప్రతి ఏటా టెన్త్, పాలిటెక్నిక్ సివిల్ విద్యార్థులలో టాపర్స్ కి నగదు పారితోషికాలు ఇవ్వడానికి శాశ్వత ఏర్పాటుతో ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా



తాను చదివిన 1956లో టెన్త్ టాపర్ గా నిలిచిన సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరిట యూనియన్ బ్యాంకు లో లక్షన్నర రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేశారు. దీనిపై వచ్చే వడ్డీని టాపర్స్ కి నగదు పురస్కారం గా అందజేస్తారు. అలాగే తాను హైదరాబాద్ మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ విభాగంలో విద్య అభ్యసించగా తను పుట్టి పెరిగిన సిరిసిల్లలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు కూడా ఒక లక్షన్నర రూపాయల లు ఫిక్స్ డిపాజిట్ చేశారు. ప్రతి ఏటా సివిల్ టాపర్ కి నగదు పురస్కారం అందజేసే విధంగా ఏర్పాటు చేశారు. సిరిసిల్ల యూనియన్ బ్యాంకు లో ఈ మేరకు చేసిన డిపాజిట్ పత్రాలను సిరిసిల్ల ప్రభుత్వ



ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కు విశ్రాంత ఉద్యోగి కుసుమ మల్లేశం స్వయంగా అందజేశారు. ఇంకా కొన్ని ప్రభుత్వ పాఠశాలల పేరిట ఇలాగే ఫిక్స్ డిపాజిట్ చేయనున్నట్టు తెలిపారు. తాను పుట్టి పెరిగి ఇక్కడే విద్యాభ్యాసం చేసిన తనకు ఈ ప్రాంతం పై ఉన్న అపార ప్రేమాభిమానాలతో విద్యారంగంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు తన వంతుగా ఏదైనా చిన్న సహాయం చేయాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

# 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ



**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు**

**-బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం**

**-ధర్మపురి లో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు**

**-ధర్మారం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 03 ( తెలంగాణ పత్రిక )

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, లతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటీఐ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులుగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారన్నారు.ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని, పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి గా నేడు లక్ష్మణ్ ఉన్నారని , ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామన్నారు. ధర్మపురి నియోజకవర్గం సమీపంలో గోదావరి నది పారుతున్నా ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని అన్నారు. బోమ్మరెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తి 5 కోట్ల రూపాయల, ఎస్సారెస్పీ స్టేజి 1 మేడారం లింక్ కేనాల్ పూర్తి చేసేందుకు 3 కోట్ల 26 లక్షలు, యశ్వంత్ రావు పూర్ చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు, ధర్మారం లో ఉన్న 6 లిఫ్ట్ నిర్వహణ, మరమ్మత్తు పనులకు 82 లక్షలు, అక్కెపల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేస్తామన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా కూడా 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్థానిక లక్ష్మణ్ కుమార్ ఎదిగారన ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిలు, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుఝుటానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామన్నారు.రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు



ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందన్నారు. మహిళలు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తే 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గురుకులాలో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని, అసెంబ్లీ లో మాజీ సీఎం కేసిఆర్ సైతం ప్రకటించారని అన్నారు. మా ప్రాంతం నుంచి నీళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించారని, ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదన్నారు.ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ 10 లక్షల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్తునూరు లిఫ్ట్ మోటార్లు కాలిపోయాయని, 82 లక్షలు మరమ్మత్తు కోసం మంజూరు చేయాలని, 1200 ఎకరాల ఆయకట్టు నీరు వస్తుందన్నారు. బొమరెడ్డిపల్లి కాల్వ 60 శాతం పూర్తి చేశామని, 7 నుంచి 8 కోట్ల మంజూరు చేస్తే 8 గ్రామాలకు నీరు అందుతాయని అన్నారు. ఎస్సారెస్పీ మేడారం అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు. యశ్వతరావు పేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి ఆర్.డి.ఓ బి. గంగయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో కూడా అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్,4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రట్రిస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హానీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమద్, వెంకట రమణ,రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష్ణ, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

**-మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరా నాగర్ పోచమ్మ తల్లి, రాజీవ్ గాంధీ నగర్ లోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగనాయప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సలీం, తాజా మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్ సుధాకర్, కో-ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, బీఅర్ఎస్ జెనరల్ సెక్రటరీ దూసుకంటి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బౌరంపేట్ ప్యాక్ డైరెక్టర్ జీతయ్య, నిజాంపేట యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం

**-2.30 కోట్లు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే**





పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 3 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి రూ.2.30 కోట్లు మంజూరు చేయించానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఆదివారం ఆయన పెద్దపల్లిలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ మీడియాకు జీవో కాపీని విడుదల చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గతంలో అసంపూర్తిగా నిర్మించబడిన స్ట్రక్చర్ ను బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఇటీవల ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ఆవరణలోనే రూ.5 కోట్లతో నిర్మింపబడుతోందని చెప్పారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం పనులకు సంబంధించి రెండు మూడు రోజుల్లోనే టెండర్లు పిలవడం జరుగుతుందని వివరించారు. త్వరలోనే పనులను కూడా చేపడతామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బ్యాట్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యే విజయరమణ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీ

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేతా శుభం అపార్ట్మెంట్స్ ముఖద్వారం ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్లను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి మరియు డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కి వేద పండితుల ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల బాబు, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ, మహిపాల్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు కామేశ్వర రావు, సోమరాజు, నాయకులు బంటి, బాబీ, ప్రభాకర్ రావు భూషణ్, గోపి, లక్ష్మణ్, కోటయ్య, దిలీపు, ఎల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చేర్మెన్ ను సన్మానించిన మాజీ ఎంపీ

**-రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 03 :-

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ చేర్మెన్ మల్లెపూల నర్సయ్య సన్మాన సభ అట్టహసంగా జరిగింది. ఈ కార్యక్రమనికి మాజీ ఎంపీ, రాష్ట్ర రాజ్ గోండ్ సేవ సమితి అధ్యక్షులు సోయం బాపూరావు గారు హాజరై చేర్మెన్ మల్లెపూల నర్సయ్య ని శాలువాతో సన్మానించారు. వీరి వెంట రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చెర్మన్ సేద్మకి ఆనంద్ రావు, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మి కళ్యాణం రాజేశ్వర్,ఇచ్చోడ మార్కెట్ కమిటీ చేర్మెన్ కోటేశ్వర్ రావు, బద్దం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

-1969 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నెన్ సింగ్ చౌహన్ బీఆర్ఎస్ లో చేరిక

-గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 03 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలంలోని కిష్టపూర్ గ్రామానికి చెందిన నెన్ సింగ్ చౌహన్ 1969 లో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 56 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. ఆదివారం రోజునా నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు సోలంకి ఉత్తం పలువురు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెన్ సింగ్ చౌహన్ మాట్లాడుతూ 56 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని పార్టీ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డానని కానీ ఈనాడు...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి సీఎం చేయడంతో ఆయన సీనియర్లకు తగిన గౌరవం ఇవ్వట్లేదని ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేయడాన్ని చూసే పార్టీ మారాలని నిర్ణయించుకొని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ కాదని తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన శ్రీరామ రక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహాలు చేయడం కొత్త కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గీత కరణ్,గులాబ్, మదన్ తదితరులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలో గుండ్రాంపల్లి విద్యార్థిని ప్రతిభ




చిట్యాల, తెలంగాణ పత్రిక:

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో బాలసాహిత్య పరిషత్, మాచిరాజు బాలసాహిత్య పీఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లిలో 8వ తరగతి విద్యార్థిని కూరాకుల భావన ప్రోత్సాహక బహుమతి సాధించింది. తను రాసిన ' నాన్న కష్టం' కథ బహుమతికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీకి వచ్చిన 541 కథలలో ఈ కథ ఎంపిక కావడం విశేషం. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో 300 రూపాయల నగదుతో పాటు 400/- చందమామ కథల పుస్తకం, మెమెంటోలను దక్షిణ భారత నేషనల్ బుక్ ట్రస్ట్ చైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. పత్తిపాక మోహన్, ప్రముఖ బాలసాహితీవేత్తలు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలైన దాసరి వెంకటరమణ, చొక్కాపు వెంకటరమణ, సీనియర్ బాలసాహితీవేత్తలు బూర్లె నాగేశ్వరరావు, ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నది. ఈ సందర్భంగా భావన మరియు ఆమె తల్లిదండ్రులు వెంకటేశం, కవిత మాట్లాడుతూ పిల్లలను కథారచనలో ప్రోత్సహిస్తున్న పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని రచయిత్రి డాక్టర్ ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామస్తులు సిహెచ్ లింగస్వామి, ఏ. వెంకటేష్, ఎస్ లింగస్వామి, గర్శె శేఖర్ మొదలగు వారు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడిని పరామర్శించిన

-తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 03:-



ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం నారాయణ రెడ్డి ఇటీవల కోతుల దాడిలో కాలు విరగడంతో నేడు వారి నివాసంలో పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈసందర్భంగావారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎండి అఫ్సర్ ,షేక్. రహీమ్ సమ్ము, సమీ ఉల్లఖాన్ ,ఇచ్చోడ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులకు బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి విన్నపం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




హన్మకొండ, నయీం నగర్ లోని ఓ ప్రయివేటు కళాశాలల లో విద్యార్థిని శివాని సూసైడ్ పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన BRS రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. రాకేష్ రెడ్డి కామెంట్స్: తల్లిదండ్రులు, ప్రయివేటు విద్యాలయాల యాజమాన్యాలు కళ్ళు తెరవాల్సిన తరుణమిది. సోషల్ స్టేటస్ కోసం, మార్కుల మోజులో, ర్యాంకుల వేటలో పడి పిల్లలను మానసిక స్థితిని పరిగణలోకి తీసుకోకుండా ఒత్తిడికి గురిచేస్తున్న వాళ్లందరికీ ఇది మరో గుణపాఠం. ఇది విద్యార్థిని శివాని ఆత్మహత్య మొదటిది కాదు. కానీ, చివరిది అయ్యేలా మనమంతా కృషి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల అభిరుచిని, వారి లక్ష్యాన్ని గుర్తించకుండా, పరిగణలోకి తీసుకోకుండా తల్లిదండ్రులు చేసిన ఒత్తిడి ఆ చిన్నారి శివాని సూసైడ్ నోట్ లో స్పష్టంగా కనిపిస్తుంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆవేదన వర్ణించడం సాధ్యం కాదు ఓదార్చడం కూడా ఎవరి వల్ల కాదు. ఈ సంఘటనకు ఏ ఒక్క కళాశాల యాజమాన్యాన్నో, తల్లిదండ్రులనో నిందించడం సరికాదు. ప్రతీ ఒక్కరూ దీనిపై ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు రెసిడెన్షియల్ హాస్టల్ అనాధికారిక జైళ్లలా కాకుండా, ఆహ్లాదభరితంగా, అమ్మతత్వాన్ని అందించేలా ఉండాలని ఆకాంక్ష. కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు సైతం విద్యార్థుల అభిరుచిని మానసిక స్థితిని గ్రహించి తల్లిదండ్రులకు, పిల్లలకు అర్థం చేయించాల్సిన ఆవశ్యకత ఉంది. అవసరమైతే ప్రత్యేక కౌన్సెలింగ్ తరగతులను తీసుకొని వాళ్ళ మనోగతాన్ని పసిగట్టి ఇలాంటి దుర్ఘటనలు అరికట్టాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థిని శివాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, చిన్నారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

# పసుపులేటి కి ఘన స్వాగతం పలికిన గురజాల గోపి

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కి పూలతో స్వాగతం పలికిన ప్రజలు.

మణుగూరు ఆగస్టు 3, తెలంగాణ పత్రిక.

ఇటీవల గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమితులైన పసుపులేటి వీరబాబు కి మణుగూరు బిసి సింగం రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. భద్రాద్రి కొత్తగూడెం బీసీ సంఘం ఉపాధ్యక్షులు గురజాల గోపి అధ్యక్షతన బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో డప్పుల మోతతో..బాణసంచాలు కాలుస్తూ, కరతాల ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరబాబు అంబేద్కర్ గ్రహానికి పూలమాలవేసి గౌరవ వందనం చేశారు. అక్కడి నుండి బీసీ సంఘ కార్యాలయం వరకు బీసీ నాయకులు, ప్రజ ప్రతినిధులు కలసి ఆనందోత్సాహాల నడుమ ప్రతి ఒకరికి అభివాదం చేస్తూ బీసీ కార్యాలయం చేరుకొన్నారు. వెంటనే బీసీ సంఘం



జిల్లా ఉపాధ్యక్షులు గురజాల గోపి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ నాకు ఇంతటి బాధ్యతలు గౌరవ మర్యాదలు ఇచ్చిన రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి కి. మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటానని బీసీ బిడ్డగా నన్ను ఇంతగా ఆదరించిన మణుగూరు బీసీ నాయకులకు సోదరీ



సోదరీమణులకు మరియు బీసీ సంఘం ఉపాధ్యక్షులు గురజాల గోపి కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బీసీ సంఘ అధ్యక్షులు ముఖ్య నాయకులు మండల నాయకులు మహిళా నాయకులు, రేణుక అక్షర మహిళా మండల సభ్యులు స్థానికులు మీడియా మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి - భూక్య జంపన్న

మంగపేట,(ములుగు)ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)

ములుగు నియోజకవర్గంలో వేలాది మందికి లబ్ధి - సేవా పథకాలతో ప్రజాభిమానాన్ని గెలుచుకున్న బి ఆర్ ఎస్ నాయకుడు ములుగు నియోజకవర్గంలో సామాజిక సేవకు మరో పేరు భూక్య జంపన్న. బి ఆర్ ఎస్ నాయకుడిగా మాత్రమే కాకుండా, పేదల మిత్రుడిగా, అవసరాల సమయంలో అండగా నిలిచే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఇప్పటివరకు నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. ఉచిత కంటి వైద్య శిబిరాలు 2037 మందికి కంటి వెలుగు ఇప్పటివరకు 19 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, 2037 పైచిలుకు పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి, మళ్లీ వెలుగు చూసేలా చేశారు. పది వేల మందికి ఆరోగ్య పరీక్షలు ఉచిత మందులు వైద్య శిబిరాలు, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి 10,000 మందికి బి.పి., షుగర్ సహా అనేక టెస్టులు చేసి, అవసరమైన



మందులను ఉచితంగా పంపిణీ చేశారు. "ఉపాధి కోసం మెగా జాబ్ మేళా వందలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించి, అనేక మందికి ఉద్యోగాలను అందించారు. విద్యార్థులకు అండగా వందలాది పేద విద్యార్థుల పరీక్షా ఫీజులు స్వయంగా చెల్లింపు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఆర్థిక సాయం దూరప్రాంతాల నుండి వచ్చే ఓపెన్ 10వ



తరగతి విద్యార్థులకు ఉచిత వసతి సేవా యాత్ర కొనసాగుతోంది భూక్య జంపన్న చేపట్టిన సేవా కార్యక్రమాలు ఇంతటితో ఆగడం లేదు. "ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన చెబుతూ, భవిష్యత్తులో మరిన్ని ప్రజావసర కార్యక్రమాలు చేపడతానని హామీ ఇస్తున్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది

-ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 03 ఇంద్రవెల్లి:

పేదోడి కళ ప్రజా ప్రభుత్వ హయంలోనే సాకారం అవుతోందని ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం పేర్కొన్నారు. ఆదివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పేదోడి సొంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సోన్ కాంబ్లే జితేందర్,కాంగ్రెస్ పార్టీ మండల



మాజీ అధ్యక్షుడు సోమోరే నాగోరావు, మాజీ సర్పంచ్ సుంకటరావు, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,దళిత సంఘం నాయకులు భాలేరావు రాష్ట్రపాల్, ఫడ్ వికాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాండ్గే దయానంద్, సోన్ కాంబ్లే గోపీనాథ్ ,డవలే యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా

రాజపేట, తెలంగాణ పత్రిక:



టీఎస్ ఎల్ డి ఏ లో పనిచేస్తున్న రాజపేట మండల పరిధిలోని బొందుగుల గ్రామానికి చెందిన గోపాలమిత్ర అమరాజు పరశరాములు (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా పరిధిలో 63 సహచర గోపాల మిత్రలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి 68,000 రూ. లను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్, జిల్లాఅధ్యక్షులు పూలెపాక రాములు ప్రధాన కార్యదర్శి రేగు బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు బాలకిషన్ , జిల్లా ఉపాధ్యక్షులు కంకల మల్లేష్ సలహాదారు బల్మ రామచందర్, శిఖరం కుమారస్వామి, గోపాలమిత్రలు సుధాకర్, మెరుగు స్వామి ముత్తయ్య కొమురయ్య వేణు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దారి లేని గూడెం కి వెళ్లి అంబులెన్స్ లో సుఖప్రసవం చేసి తల్లి బిడ్డలు క్షేమం

-108 సిబ్బంది సహసం.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

చుట్టూ చీకటి,దట్టమైనటి అడవి, సరిగా కాలి నడకకు నోచుకోనిగొత్తికోయగూడెం,బురద రోడ్డును దాటుకొని ఎలాగైనా వైద్య సేవలు అందించాలనే సహనంతో ముందుకు సాగుతున్న క్రమంలో బురద రోడ్డులో అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి, మైలు దూరం నడిచి గర్భిణీ స్త్రీని కుటుంబ సభ్యులు సహకారంతో తీసుకొచ్చి అంబులెన్స్ లో సుఖ ప్రసవం చేసిన ఆపద్బాంధవులు అంబులెన్స్ సిబ్బంది. వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం గుండెంగవాయి గ్రామానికి చెందిన అవులం సునీత 30 సంవత్సరాలుపురిటినొప్పులతో బాధ పడుతూ స్థానికుల సహాయం తో 108 కి. సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది పైలట్ కోటి,ఈఎంటి శివలింగంప్రసాద్ హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్తున్న క్రమంలో బురద మయంగా ఉన్న రోడ్డు అంబులెన్స్ వేళ్ళని పరిస్థితి కాలి నడక మార్గాన మైలు దూరం నడిచి అంబులెన్స్ వద్దకు తీసుకొచ్చి పరీక్షించి, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సందర్భంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రాగానే పురిటినొప్పులు అధికం అవడంతో తక్షణమే స్పదించిన ఈఎంటి శివలింగంప్రసాద్ ఈఆర్సిపి డాక్టర్ మౌనిక సూచనలతో మధ్యాహ్నం 12:11 నిమిషాలకు సుఖ ప్రసవం చెయ్యగా పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం తర్వాత తల్లి బిడ్డలకు కావాల్సిన చికిత్స అందించి తల్లి,బిడ్డలు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి జరిగిన విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ఘటనలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి ,గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ఉన్నారు. ప్రమాదం నుండి కాపాడిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ,ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



## క్రమశిక్షణ కు మారుపేరు ఎన్సీసీ - కల్నల్ సెంథిల్ రామధురై

ఆలేరు, తెలంగాణ పత్రిక:



క్రమశిక్షణకు మారుపేరు ఎన్సిసి అని క్యాంప్ కమాండెంట్ కల్నల్ సెంథిల్ రామధురై అన్నారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో గత నెల 24వ తేదీ నుండి జరిగిన 6వ కంబైన్డ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (రిపబ్లిక్ డే సెలెక్షన్ క్యాంప్) లో జరిగిన సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ శిక్షణ శిబిరాలలో క్రమశిక్షణతో పాటు దేశభక్తి అలవడుతుందనిఅన్నారు. జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని,ఉత్తమ లక్షణాలు గలయువతగా తయారు కావడానికి ఈ ఎన్ సి సి శిబిరాలు ఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని విద్యార్థులు తమ భావి జీవితానికి బంగారు బాట వేసుకోవాలని అన్నారు. ఎన్ సి సి ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం ద్వారా దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో డ్రిల్, పరేడ్, వెఫన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 25 మంది ఆలేరు ఎన్సీసీ కాడెట్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు చౌరసియా, అజయ్ కదం, దీపక్, నికిలేష్, సందీప్, ఎన్సీసీ అధికారులు దూడల వెంకటేష్, సదానందం, వాసు కాడెట్లు భార్గవి, వరుణ్, భానుప్రసాద్, రేచల్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహం ఒక జాబిలి వెలుగు

కోదాడ : ఆగస్టు 03



చుక్కలా మెరిసేదే స్నేహం,
ఆకాశంలో మెరిసే చుక్కలే
స్నేహితులు,
జీవిత పథంలో వెలుగులు
నింపే తోడులు.
చిన్న చూపులో పరస్పర
ప్రేమ,
ఒక మాటలో వెలుగు వెలుగు నవ్వుల జలం.
సంతోషంలో సంబురాల వర్షం,
వేదనలో ఓదార్పుల హర్షం.
ఎన్ని దూరాలు వచ్చినా మన హృదయాల
మధ్యే,
ఎప్పటికీ చిరకాల స్నేహబంధమే.
వెలుగు కోసం చీకటి ఉండాలి,
బంధం కోసం నమ్మకం ఉండాలి.
చిరునవ్వు ఒకరు పంచితే చాలు,
ప్రపంచమే స్నేహ గానంగా మారిపోతుంది
సాహెూ!

– రచన,
విప్పర్ల శ్రీనివాస్, హిందీ ఉపాధ్యాయులు
పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత
పాఠశాల కోదాడ

## దోస్త్ మేరా దోస్త



(తెలంగాణ పత్రిక)ఆగస్టు 03 గరిడేపల్లి:

స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహానికన్న మిన్న లోకాన లేదురా.. అంటూ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వరం గ్రామంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటు గత 15 సంవత్సరాల నుండి గ్రామం లో యూత్ పిల్లలు అందరూ కలసి ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామ ప్రజలకు పెద్దలకు,పిల్లలకు రైతు కూలీలకి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్ను కట్టుకున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-యువత సన్మార్గంలో నడవాలి.ఏ.ఐ.వై.ఎఫ్.రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్.**

**చిగురుమామిడి,ఆగస్టు03 (తెలంగాణ పత్రిక):**

ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల మహాసభ అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ సిపిఐ కార్యాలయంలో పైడిపల్లి శశి అధ్యక్షతన జరిగినది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యుగేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పోరాటాలు నిర్వహించింది ఏఐవైఎఫ్ అని, ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరంతరం యువతను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తున్నది ఏఐవైఎఫ్ అని, దేశ సంపద అయిన యువతను పాలకులు విస్మరిస్తున్నారని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి నెరవేర్చకుండా యువతను మోసం చేసిందని, డిగ్రీలు, పీజీలు చేత పట్టుకొని ఉద్యోగాల కోసం తిరుగుతే ప్రభుత్వ ఉద్యోగాలు దొరకకపోవడంతో ప్రైవేట్ సెక్టార్లలో ఎంతోమంది యువతీ,యువకులు చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నారన్నారు.నేటి సమాజంలో యువత సన్మార్గంలో నడుస్తూ చెడు అలవాట్లకు పోకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలు,గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరించడం పట్ల ఏఐవైఎఫ్ స్వాగతిస్తుందని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అందిస్తామని చెప్పి




ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు ఊరట కలిగించాలని యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో ఏ.ఐ.వై.ఎఫ్ మండల నాయకులు చెంచల రవి.పైడిపల్లిశశి,మహేష్,శ్యామ్,అజయ్,హరీష్,నవీన్,వెంకట్ ,కార్తీక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేదాం

**-రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు యువత ముందుండాలి**

**సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఆగస్టు 03 న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**



రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పోరాట చేద్దామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో స్టిక్కర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల నాలుగవ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్నటువంటి విధానాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని తెలిపారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలను యువత ముందుండి నడిపించాలని యువతకు ప్రాధాన్యతమిస్తున్నామని ఆమె తెలిపారు. ఏ ఎలక్షన్లు వచ్చిన కానీ యువత ముందుండి పోరాటంలో మా పార్టీ వైపై ఉన్నారని ఇలాంటిప్పుడు యువతకు ముందటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలియజేశారు. వ్యతిరేక విధానాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు పార్టీ యువకులైనటువంటి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ ఆగస్టు 03 తెలంగాణ దినపత్రిక**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారి క్షేత్రానికి ఆదివారం భక్తుల తాకిడి పెరిగింది. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, కల్యాణకట్ట, ధర్మ గుండం, ప్రాంగణం, క్యూలైన్లు భక్తులతో రద్దీగా మారాయి. ధర్మగుండంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా కోడె మొక్కులు చెల్లించున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు కల్యా ణాలు, సత్యనారాయణ వ్రతాలు, కుంకుమ పూజలు చేశారు. పలువురు భక్తులు తామెత్తు బంగారం (బెల్లం)ను స్వామివారికి సమర్పించారు. భక్తు లకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, ఆలయ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఐఏఎస్



**వేములవాడ ఆగస్టు 03 తెలంగాణ దినపత్రిక**

మహారాష్ట్ర రాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వార్ ఐఏఎస్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.వీరు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది కమిషనర్ ని ఆత్మీయంగా స్వాగతించి ఆలయ విశేషాలు వివరించారు.

## రాజన్న ఆలయంలో పలు విభాగాలను పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి

**వేములవాడ ఆగస్టు 03 తెలంగాణ**

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలోని ప్రధాన విభాగాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రాధా బాయి ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెయిన్ టెంపుల్, ప్రసాద తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రోటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు. అధికారులు మరియు సిబ్బందితో సమావేశంలో ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వామివారికి నివేదించే ప్రసాదం శుద్ధి, ప్రమాణాల పరంగా లోపం లేకుండా ఉండేలా చూడాలని ఆమె సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లావాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులకు అందే సేవలపై సమీక్ష జరిపారు. టికెట్ల జారీ విధానం సక్రమంగా కొనసాగాలని, ఉద్యోగులంతా సమయపాలన పాటించాలనీ స్పష్టంగా తెలిపారు. భక్తుల సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలనీ, ప్రసాద నాణ్యతలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలన్నది ఆమె సూచన.



# ప్రశాంతంగా ముగిసిన వారోత్సవాలు

**-నిత్యం నిఘాలో పోలీస్ శాఖ**

**-అటవీ గ్రామాలలో సోదాలు**

**-ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ**

**మంగపేట,ఆగస్టు 03(తెలంగాణ పత్రిక)**

మండలంలో జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టు ల వారోత్సవాలా సంస్మరణ సభలు జరుపుకోవాలని మావోయిస్టు కేంద్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు టెన్షన్ తో భయందోలనలకు గురైయ్యారు ఒక పక్కా కర్రే గుట్టల్లో ఆపరేషన్ కగార్ పేరుతొ వందలాది మంది మావోయిస్టు నాయకులంతా ఎన్కౌంటర్ల లో మృతి చెందుతుంటే మరో పక్కా మావోయిస్టు లు గుట్టకు ఒక్కలు పుట్టకు ఒక్కలు ఉండి మావోయిస్టు క్యాడారంతా పార్టీ ని ఏవిదంగా కాపాడుకోవాలని చూసుకుంటూ మరో పక్కా మావోయిస్టు పార్టీ విప్లవ ఉద్యమంలో ఊపిరి వదిలిన నాయకులకు ప్రతి సంవత్సరం జరుపుకునే వారోత్సవాలా సంస్మరణ సభలు జరుపుకోవాలని పిలుపు నివ్వడంతో మండలంలో ఎలాంటి వాతావరణం ఉంటుందో అని హై టెన్షన్ తో నాయకులు ప్రజలు భయందొనలకు గురైనారు.




**అప్రమత్తం చేసిన పోలీస్ శాఖ**

మండలంలో స్థానిక ఎస్ఐ టీవీఅర్ సూరి ఆధ్వర్యంలో జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో మండల పరిధిలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తం అయి ఛత్తిష్ ఘడ్ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతం పై ఎస్ఐ సూరి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టి అటవీ గ్రామాలలో గుత్తికొయగూడెంలో ప్రతి రోజు కుబింగ్ సోదాలు చేస్తూ గూడెంలోకి కొత్త వ్యక్తులు రాకుండా నిర్ములించి ఎవ్వరైనా కొత్త వ్యక్తులకు ఆశ్రమం కల్పిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు అలాగే కమలాపురం కోమటిపెల్లి తిమ్మంపేట క్రాస్ రోడ్డు బ్రాహ్మణపెల్లి చెకపోస్ట్ వద్దా నిత్యం నిఘాతో వచ్చిపోయే వాహనాలను తనిఖీ



చేయడం గోదావరి నది కమలాపురం మంగపేట మల్లూరు వద్దా పెర్రి పాయింట్స్ పెట్టి పర్యవేక్షణ చేయడం మావోయిస్టు లు వారోత్సవాలు జరుపుకోండి అని ఇచ్చిన పిలుపు మేరకు సభలు సమావేశాలు సంస్మరణాలు జరుగకుండా మండలంలో ఎలాంటి దుశ్చర్యలకు ఆగహిత్యలకు పాల్పడకుండా నిరోదించగలిగారు మండలంలో రాజకీయ నాయకులు ప్రజలు పోలీస్ సేవలు భేష్ అని కొనియాడారు.

## అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

**ముస్తాబాద్ ఆగష్టు 03(తెలంగాణ పత్రిక):**

ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కానీ వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుంది అన్నారు.రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు.లబ్ధిదారుల



కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో చాలా ఆనందంగా ఉంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్యం గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు,మద్దికుంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి వాగులో మృతి

**మంగపేట,ఆగస్టు 03(తెలంగాణ పత్రిక)**



మండలంలో ప్రాణ స్నేహితులతో ఈతకు వెళ్లి ప్రాణం పోగొట్టుకున్న ఘటన జబ్బోనిగూడెం శివారులో లో జరిగింది పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి స్నేహితుల దినోత్సవం కావడంతో దంటగాళ్ళతో గౌరారం రాళ్ల గుండ్ల వాగు జబ్బోనిగూడెం గ్రామ శివారులో ఈత కొట్టడానికి బుచ్చంపేట గ్రామానికి చెందిన బూర్గుల అభిషేక్(22) తండ్రి రమేష్ చదువు అపి కూలిచేసుకుంటూ బ్రతుకుని కొనసాగిస్తున్నాడు ప్రాణ స్నేహితులతో కలసి వాగులోకి ఈతకు వెళ్లిన అభిషేక్ వాగులోని రాళ్లలో ఇరుక్కొని ప్రమాదవశత్తు మృతి చెందాదు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం

**-బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్**



**ముస్తాబాద్ ఆగష్టు 03(తెలంగాణ పత్రిక)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో బాగంగా "మహా సంపర్క్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రారభించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో ఇంటింటికి బిజెపి లో భాగంగా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా ముందుకు పోయి సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,ఏళ్ల గిరి,చిట్టినేని శ్రీనివాస్ రావు,మెంగని మహేందర్,బాధ నరేష్,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,గుండవేణి తిరుపతి, బెదుర ప్రశాంత్, కమినేటి పద్మ, మీస శంకర్,పప్పుల శ్రీకాంత్,పున్నం అనిల్,విజయ్, చందు,మీస శ్రీను,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బియ్యం అందజేసిన బహుజన మిత్రులు



**దుబ్బాక, ఆగస్టు03 (తెలంగాణ పత్రిక):**

అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ఎదురు పర్శరాంలు (బన్నీ), ఇటీవలే ఆకస్మికంగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతునికి భార్య, 6 నెలల బాబు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న భూంపల్లి గ్రామ బహుజన మిత్రులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన మిత్రులు మాట్లాడుతూ బన్నీ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు, ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని మంచి మనసున్న మహారాజులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి సహాయం అందించాలని కోరారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో నేషనల్ లెవెల్ 79వ ఎడిషన్ మ్యూజిక్ & డాన్స్ ఫెస్టివల్

**-శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**వేములవాడ ఆగస్టు 03 తెలంగాణ దినపత్రిక**

దక్షిణ కాశిగా ఖ్యాతిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ యందు ఈరోజు -శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రావణమాస శివపాద నృత్యనీరాజనం - 2025" నృత్య-సంగీత ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంలో, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన అతిరథ మహారథ నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, మరియు బాల కళాకారులు అలంకార ప్రదక్షిణ చేసి శ్రీవారి పాదాలకు నృత్యార్చన చేసినారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రాధా బాయి హాజరై, కళాకారులను సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాదిలా, ఈసారి కూడా శ్రావణమాసం సందర్భంగా నిర్వహించే ఈ కళా యజ్ఞం భక్తులు, కళాప్రేమికులు, సందర్శకుల సమక్షంలో విశేషంగా ఆకర్షణగా నిలిచింది.



## నవ్యశ్రీ ను ఆశీర్వదించిన మట్టా దయానంద్

**సత్తుపల్లి, ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం నందు ఆదివారం జరిగిన మరికంటి సుబ్బారావు - కళావతి దంపతుల కుమార్తె చి.నవ్యశ్రీ మహాలక్ష్మి నూతన వస్త్రాలంకరణ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని మహాలక్ష్మి ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## నిహిత ఫ్యాన్సీ, బుక్స్ అండ్ ఇంటర్నెట్ షాపు ప్రారంభం

**సత్తుపల్లి, ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో నిహిత ఫ్యాన్సీ, బుక్స్ అండ్ ఇంటర్ నెట్ సెంటర్ షాపును ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకట్రామి రెడ్డి, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందు కులస్తులు ఆగ్రహం వ్యక్తం

-కోడెదూడను వధిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు -



**కోదాడ : ఆగస్టు 03**

హిందూ మత కులస్తులు ఆగ్రహ వ్యక్తం చేస్తూ శనివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నామవరపు వెంకటరత్నం ఇంటి వద్ద షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తి ఒక కోడె దూడను వధించి మాంసం అమ్ముటకు సిద్ధంగా ఉన్న క్రమంలో స్థానిక ప్రజలు పోలీసువారికి సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకొని ఆ కోడెదూడను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించి. నిందితులు ఇస్మాయిల్, నామవరపు వెంకటరత్నం ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కనగాల నారాయణ రావు, మల్లె బోయిన వెంకటేష్, నాగేంద్ర చారి, యాద నవీన్ యువకులు తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వాదాలు



**సత్తుపల్లి, ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన మువ్వా శ్రీనివాస చౌదరి - మధుర వాణి ల మనుమడు చి. నిహాల్ చౌదరి పంచకట్టు వేడుకలో చి.నిహాల్ చౌదరి ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆశీర్వదించారు. అలాగే సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకపురి కాలనీ రోడ్డు -05 కు చెందిన కోట రఘు నారాయణ - రంగమ్మ దంపతుల కుమారుడి పంచల వేడుక, కుమార్తె ఓణిల వేడుకలో దయానంద పాల్గొని చి. మనోజ్ కుమార్, చి.లక్ష్మి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభం



**భిక్నూర్ టౌన్, ఆగస్ట్ 03 ( తెలంగాణ దిన పత్రిక)**

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం కేంద్రంలో అండర్ 19 వాలీబాల్ మండల స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. బిక్కనూరు చుట్టుపక్కల ఉన్న మండల కేంద్రాల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వక్తగా భిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి మాట్లాడుతూ క్రీడలు యువతకి ఎంతో స్ఫూర్తిని ఇస్తాయి అని క్రీడలలో పాల్గొనడం వలన ఎంతో మానసిక ప్రశాంతత కలగటంతో పాటు శారీరకంగా కూడా దృఢంగా మారుతుంది అని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో దాగి ఉన్న నైపుణ్యాలు బయటకు తీసి వారికి ప్రోత్సాహం అందించడానికి అవకాశం కలుగుతుంది అని వచ్చిన క్రీడాకారులకి దిశా నిర్దేశం చేసారు.

# 22 వార్డు రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం వేడుకలు.



**కోదాడ : ఆగస్టు 03**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ 22 వార్డులో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ భాగంగా గాలి మరియు నీడను ఇచ్చే చెట్లు కూడా మనకు గొప్ప స్నేహితులు కావున మొక్కను నాటి మొక్క కి ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు మాజీ కౌన్సిలర్ కోట మధు హాజరు అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బరపటి కోటేశ్వరరావు, అడ్వకేట్ హనుమంత్ రాజు , శ్రీరామ్ నరసింహారావు, యూత్ టీమ్ శ్రీరామ్ రవికుమార్, రాచకొండ సత్యం, బొర్రా వంశీ నాని,బంగారు కరుణాకర్,మహ్మద్ ఆసిఫ్,గణపవరపు సాయి రాక్ స్టార్ యూత్ అధ్యక్షుడు నోముల దినేష్,సభ్యులు దీపక్, బాల సాయి,సిద్దు,సాయి, లక్ష్మణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డప్పు కొట్టుకోవడం ఆపేయాలి

**యాదగిరిగుట్ట, తెలంగాణ పత్రిక:**

ప్రజాపాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మంటూ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని భాజపా యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్ భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ కాంగ్రెస్ లో భగ్గుమన్న వర్గ పోరు

-తూంకుంట వర్సెస్ బండారు వర్గాల బాహా బాహి
-మంత్రి ముందే చొక్కాలు చింపుకున్న గజ్వేల్ నాయకులు
-ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు
-వర్గాలు లేవంటూనే రచ్చకెక్కుతున్న కాంగ్రెస్ క్యాడర్

**గజ్వేల్, ఆగష్టు 03,(తెలంగాణ పత్రిక):**

గజ్వేల్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన రసాభాసగా మారింది. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం కాస్త కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకునేంత వరకు వెళ్ళింది. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అధికారిక రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం కావడంతో వివిధ హోదాలలో ఉన్న చైర్మన్లను వేదిక మీదకు అధికారులు ఆహ్వానించారు. గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి వేదిక పైకి వెళ్లి కూర్చోవడంతో ఒక్కసారిగా డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి అనుచరులు వేదికపైకి దూసుకెళ్లారు. తమ నాయకుడు నర్సారెడ్డి వెళ్లకముందే ఎందుకు వేదిక పైకి వెళ్ళారంటు మల్లారెడ్డి నీ ప్రశ్నించారు. ప్రోటోకాల్ ప్రకారమే వెళ్లానంటూ తిరిగి బదులివ్వడంతో ఒక్కసారిగా వేదిక ప్రాంగణం నినాదాలతో హోరెత్తింది. పరస్పర తోపులాటలో మల్లారెడ్డి చొక్కా చిరిగిపోయింది. రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం కాస్త తూంకుంట వర్సెస్ బండారు శ్రీకాంత్ రావు ల గొడవగా మారింది. కల్పించుకున్న పోలీసులు ఇరు వర్గాల నాయకులను సముదాఇంపచేశారు. మంత్రి వివేక్ వెంకట స్వామి మైక్ తీస్కొని డీసీసీ అధ్యక్షులు,



మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డీని వేదికపైకి ఆహ్వానించడంతో గొడవ సద్దుమణిగింది. గజ్వేల్ నియోజకవర్గంలో గతంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది.

# శ్రావణంలో గ్రామదేవతల జాతర



**మంగపేట,ఆగస్టు 03(తెలంగాణ పత్రిక)**

మండలంలో శ్రావణమాసంలో గ్రామ దేవతల జాతర మొదలైంది కమలాపురం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి శ్రావణ మాసంలో సమర్పించే తొలి బోనం ఆదివారం కుమ్మరి శాలి వాహన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు వారి ఆహ్వానం మేరకు కుమ్మరి శాలివాహన సంఘ పెద్దలు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని పాడిపంటలు బాగా పండాలని సకాలంలో వర్షాలు కురువాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులతో తొలి బోనం అమ్మవారు ముత్యాలమ్మ తల్లికి కుమ్మరి శాలివాహన సంఘం మహిళలు సమర్పించారు ఈ కార్యక్రమంలో పచ్చా శేషగిరిరావు సిద్ధంశెట్టి లక్ష్మణరావు తుక్కాని శ్రీనివాస్ తుడి భగవాన్ రెడ్డి ధనపనెన్ని సంపత్ రావు యలవర్తి శ్రీనివాసరావు కాసార్ల చంద్రం ఓదల సమ్మయ్య శ్రీనివాస్ రామచంద్రం రాంబాబు వెంకట కృష్ణ పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**సంగారెడ్డి ఆగస్టు 03(తెలంగాణ పత్రిక) న్యూస్ పద్మవి టీ. మాణిక్యం..**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లోని అనంతసాగర్ గ్రామంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పర్మర్శించారు. మరియు తిరుపాల్ గ్రామానికి చెందిన భోగిని ప్రసాద్ అనే కార్యకర్త అకాల మరణం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించారు. సరిపోయిన వారి కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. వాటిలో పనిచేసినటువంటి ప్రతి ఒక్క లీడర్ కు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది నిలుస్తుంది అని చింత ప్రభాకర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలు విడుదల

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున మండల కేంద్రంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలు విడుదల చేశారు గత పది సంవత్సరాలు అధికారం ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలతో ప్రజా పాలన అంటూ గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను మరచి గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసిన ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం లేదన్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడించడమే బిజెపి నాయకుల ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు, కోశాధికారి నాగరాజుగౌడ్ సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజుగౌడ్, గంట అశోక్ నీవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, భాస్కర్ నాయక్, శ్రీనివాస్ చారి, నర్సింలు, బాలయ్య, ప్రశాంత్, నరేష్, నవీన్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రమేష్, నారాగౌడ్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు



# స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-పి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపిన విద్యార్థులు
-2001-2002 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్టేడియం గ్రౌండ్ ఎదురుగా పి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు 2001-2002 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఏర్పాట్ చేశారు ఇట్టి కార్యక్రమములో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు ఒక్కొకరు ఒక్కొక్క హొదా లో పోలీస్,టీచర్,బ్యాంక్ మేనేజర్, డాక్టర్,సింగరేణి జీ.యం,ఫోటో గ్రాఫర్,రియల్ ఎస్టేట్,ప్రవేట్ జాబ్స్,ఆర్.టి.సి,రాజకీయాలలో,లిరిక్ రైటర్ గా ఎవరికి నచ్చిన వృత్తి లో అందరూ సెట్ అయ్యారు,అందరూ కూడా స్నేహితుల దినోత్సవం రోజు ఇరువై మూడు సంవత్సరాల తర్వాత అందరూ కలవడం వారి వారి జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగానికి గురి అయ్యారు సంతోషం వ్యక్తపరిచారు,స్నేహం అంటే కేవలం కలిసిన వెంటనే నా క్లాస్ మెంట్ అని మాత్రమే కాకుండా ఎవరూ కూడా కష్టాల్లో ఉంటే వారి కష్టాల్లో కూడా స్నేహితులు అందరూ కూడా చేదోడు వాతోడు గా ఉంటూ ముందుకు సాగుతున్నారు ఇట్టి స్నేహం చిరకాలం ఉండాలని,మి పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని బాగా చదివించి మంచి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా,అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు వారి



కుటుంబాలతో కలిసి భోజనాలు చేసి అనంతరం వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు వెంటనే కాల్చలర్ ప్రోగ్రామ్స్ చేసి ఆనందంగా గడిపారు అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమములో బ్యాంక్ మేనేజర్ జగన్,టీచర్ కత్తుల సతీష్,డాక్టర్ సతీష్,టీమ్ లీడర్ గుంపుల శ్రీనివాస్,దేవేందర్,ఏలూరి రాజేష్ కుమార్,వాడపల్లి రమేష్ బాబు,సందీప్,జోగి వెంకటేశ్వర్లు,శంకర్,అన్వర్,హైమద్,ముత్యాల రమేష్,రాజేశ్వరరావు,సాగర్ బాబు,గారే శ్రీనివాస్,కృష్ణ,రఘు,చెవుల బాలకృష్ణ,స్వర్ణ లత,కవిత,మల్లీశ్వరి,బిపాషా, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో మదన్ లాల్ మంజుల మనవరాలు పుట్టినరోజు వేడుకలు

-వృద్ధుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలి

**ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)**

వృద్ధుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అండగా ఉండి వారి అభివృద్ధికి చేతన అందించాలని బాణోత్ మంజుల మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వృద్ధాశ్రమంలో మదన్ లాల్ మనవరాలు మనిషా లక్ష్మి అశోక దంపతుల కూతురు గోహిత లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ తో పాటు బోజానం ఏర్పాటు చేశారు .అనంతరం వృద్ధుల మధ్య చిన్నారి గోహిత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ మంజుల మదన్ లాల్ మాట్లాడుతూ మా మనవరాలు గోహిత లక్ష్మీ పుట్టినరోజు వృద్ధాశ్రమలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మదన్ లాల్ మన నుంచి భౌతికంగా దూరమైనప్పటికీ నాకు నా కుటుంబానికి నియోజకవర్గంలో పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు వృద్ధుల అభివృద్ధి కోసం ఎవరి వంతు వారు సహకారం అందించాలని వృద్ధాశ్రయం అభివృద్ధికి తోడ్పడు అందిద్దామని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూఎప్పుడు నిరుపేదల కోసం తపించే స్వర్గీయ బానోతు మదన్ లాల్ మనవరాలు గోహిత లక్ష్మి పుట్టినరోజు వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, బిఆర్ యస్ జిల్లా నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దేల రవి, కొత్తా వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, మాదినేని సునీత, కిలారి కిరణ్, పాముల వెంకటేశ్వర్లు, బాదావత్ బాలాజీ, మిట్టపల్లి కిరణ్ కుమార్, తన్నీరు కిషోర్ ,ఓంకార్ ,వీరబాబు యాదవ్ ,వల్లెపు రాము, వజినే పల్లి చక్రవర్తి ,అప్పాం సురేష్ ,బత్తుల లింగారావు, కారుకొండ బోస్ ,అయినాల కనకరత్నం, బొగ్గులు శ్రీనివాస్ రెడ్డి, కొమరనేని వెంకటేశ్వర్లు ఫేక్ సైదా విసం సుబ్బారావు, వీసం శ్రీను ,బత్తిని లక్ష్మణరావు, బంక ఆంధ్రయ ,కొలిమెట్ల శ్రీరాముడు, కంచర్ల నవీన్,తదితరులు పాల్గొన్నారు

# జింఖానా గ్రౌండ్ లో మా తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీ కు హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**-క్రీడాకారులతో కలిసి రన్నింగ్,షాట్ పుట్ ఆటలలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి...**

**-పాల్గొన్న మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ (మా) అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్03 తెలంగాణ పత్రిక :

కంటోన్మెంట్ నియోజకవర్గం జింఖానా గ్రౌండ్ లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ ఓపెన్ మీట్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి క్రీడాకారులతో కలిసి 100 మీటర్ రన్నింగ్,షాట్ పుట్,మూడు కిలోమీటర్లు వాకింగ్,రన్నింగ్ ఆటల్లో పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా 30 నుంచి95 సంవత్సరాలు పైబడిన పురుషులు,మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను మేడ్చల్ ఎమ్మెల్యే



చామకూర మల్లారెడ్డి అభినందిస్తూ,పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మల్లారెడ్డి మెడల్స్ బహుకరించారు.ఈకార్యక్రమ నిర్వాహకులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లా రెడ్డి,నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ (మా) అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్




ఎం.దేవేందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ఆర్.ప్రభు కుమార్,ట్రెజరర్ డి.లక్ష్మి,నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్(మా) తెలంగాణ రాష్ట్రం ప్యాట్రాన్స్ జంపన ప్రతాప్,భాస్కర్ ఉప్పల,కే.విజయ కుమార్, జె. నరసింహారెడ్డి, పి.రామస్వామి,అంతి రెడ్డి, బట్టు రాజేందర్,గోపినాథ్ రెడ్డి, సోమ సత్యనారాయణ,కే.రమేష్,శ్రీనివాస్ రామరాజు,350 మంది మాస్టర్ అథ్లెటిక్స్ పాల్గొన్నారు..

# పాత సూరారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి దేవాలయాల నిర్మాణం

**-బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో విగ్రహాల ఊరేగింపు**

**-పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. పాత సూరారంగ్రామంలో ఇటీవల ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి దేవాలయాలను నిర్మించారు. ఆదివారం నుండి మంగళవారం వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు,జరగనున్నాయి.

ఆదివారం,బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లిలి విగ్రహాలతో పాటు ఇతర విగ్రహాలను పాత సూరారం,గ్రామంలో అట్టహాసంగా ఊరేగించారు. గ్రామంలో



హెూమం పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి



రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాపర్తి వెంకటాచారి, నిర్వాహకులు కూరాకుల వెంకన్న, లావుడ్య శ్రీను, బానోత్ లచ్చిరాం, బొల్ల కృష్ణ, జామ్లు,భూక్య బావ్ సింగ్, గుగులోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో మదన్ లాల్ మంజుల మనవరాలు పుట్టినరోజు వేడుకలు

**-వృద్ధుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలి**

తెలంగాణ పత్రిక ఆగస్టు 3 ఖమ్మం స్టాపర్/ వైరా

వృద్ధుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అండగా ఉండి వారి అభివృద్ధికి చేతన అందించాలని బాణోత్ మంజుల మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వృద్ధాశ్రమంలో మదన్ లాల్ మనవరాలు మనిషా లక్ష్మి అశోక దంపతుల కూతురు గోహిత లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ తో పాటు బోజానం ఏర్పాటు చేశారు .అనంతరం వృద్ధుల మధ్య చిన్నారి గోహిత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ మంజుల మదన్ లాల్ మాట్లాడుతూ మా మనవరాలు గోహిత లక్ష్మీ పుట్టినరోజు వృద్ధాశ్రమలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మదన్ లాల్ మన నుంచి భౌతికంగా దూరమైనప్పటికీ నాకు నా కుటుంబానికి నియోజకవర్గంలో పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు వృద్ధుల అభివృద్ధి కోసం ఎవరి వంతు వారు సహకారం అందించాలని వృద్ధాశ్రయం అభివృద్ధికి తోడ్పడు అందిద్దామని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూఎప్పుడు నిరుపేదల కోసం తపించే స్వర్గీయ బానోతు మదన్ లాల్ మనవరాలు గోహిత లక్ష్మి పుట్టినరోజు వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, బిఆర్ యస్ జిల్లా నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దేల రవి, కొత్తా వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, మాదినేని సునీత, కిలారి కిరణ్, పాముల వెంకటేశ్వర్లు, బాదావత్ బాలాజీ, మిట్టపల్లి కిరణ్ కుమార్,



తన్నీరు కిషోర్ ,ఓంకార్ ,వీరబాబు యాదవ్ ,వల్లెపు రాము, వజినే పల్లి చక్రవర్తి ,అప్పాం సురేష్ ,బత్తుల లింగారావు, కారుకొండ బోస్ ,అయినాల కనకరత్నం, బొగ్గులు శ్రీనివాస్ రెడ్డి, కొమరనేని వెంకటేశ్వర్లు ఫేక్ సైదా విసం సుబ్బారావు, వీసం శ్రీను ,బత్తిని లక్ష్మణరావు, బంక ఆంధ్రయ ,కొలిమెట్ల శ్రీరాముడు, కంచర్ల నవీన్,తదితరులు పాల్గొన్నారు

# ముఖ్య మంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరం ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 3 (తెలంగాణ పత్రిక )

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి , రేగొండ,చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం భూపాలపల్లి, రేగొండ రైతువేదిక, చిట్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మరియు గణపురం రైతు వేదికలలో సీఎంఆర్ఎఫ్ (%జవీ=ఖీ%) నిధుల కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను 180 మందికి సుమారు రూ.57,00,000/ విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు ఒక వరంగా మారింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. ముఖ్యమంత్రి ఇనుముల రేవంత రెడ్డి. నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుడి పక్షాన నిలుస్తోంది. మానవతా దృష్టితో ఈ సహాయ నిధులను వేగంగా మంజూరు చేస్తున్న ప్రభుత్వం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు”అని అన్నారు. అలాగే,వైద్యంలో ఉన్నత చికిత్స అవసరమైన వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాము



నిరంతరం కృషి చేస్తున్నామని, మరిన్ని లబ్ధిదారులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో వైద్యాన్ని నిర్లక్ష్యం చేశారు.కానీ ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రులు సందర్శించి ఆసుపత్రిలో సౌకర్యాలు లేవనడం సిగ్గుచేటు అన్నారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీలకు రాజీనామా బిజెపి పార్టీలో చేరిక

**-కాషాయం కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన.**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**

నర్సంపేట ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక %ౖ%ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించి రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో





చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల



ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ ,కిసారి సాంభరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,శంకరం తండా బూత్ అధ్యక్షులు భూక్యా లచ్య ,లింగన్న,మహిళా మోర్చా మండల నాయకురాలు బానోత్ వీరమ్మ

# శ్రీ పోచమ్మ శ్రీబాలమ్మ దేవతలను దర్శించుకుని బోనాల ఉత్సవాల్లో

**-పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం**



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 3(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో ఈ రోజు జరిగిన బోనాల ఉత్సవాల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం పాల్గొని శ్రీ పోచమ్మ శ్రీ బాలమ్మ దేవతలను దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ వెంకట్ శికారి గోపాల్ చెంగల్ జైపాల్ నర్సింహ రెడ్డి శికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన లకుడారం మాజీ సర్పంచ్



గజ్వేల్, ఆగష్టు 03,(తెలంగాణ పత్రిక):

గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు యాదగిరి ఆదివారం మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)

ఖానాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనహిత పాదయాత్ర కార్యక్రమానికి జన్నారం మండలంలోని కవ్వా ల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఆదివారం సాయంత్రం జన్నారం మండలంలోని పొన్కల్, కవ్వాల్, కిష్టాపూర్, తదితర అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో ఖానాపూర్ కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాహిత పాలనను అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎల్.పి.ఆర్. కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 3 తెలంగాణ పత్రిక).

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన ఎల్.పి.ఆర్. ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బుద్ధారం గ్రామానికి చెందిన లింగంపల్లి వేణుగోపాల్ రావు సొంతంగా నిర్మించిన ఈ హాల్‌ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా కన్వెన్షన్ హాల్ యాజమాన్యం ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి హాల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం శుభ్రంగా, విశాలంగా ఉండే హాల్స్ అవసరం. ఈ కన్వెన్షన్ హాల్ అవసరాన్ని తీర్చగలదు,” అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు, హాల్ యాజమాన్యం మరియు ఇతర అతిథులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయు) జిల్లాకమిటీసమావేశం విజయవంతం




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 03జూలై ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో టీఎన్జీవో ఆఫీస్ భవనం నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చల్లగుండ్ల సతీష్, జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళశంకర్ ,మూడు జిల్లాల ఇన్చార్జి సామల ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా చల్లగుండ్ల సతీష్ మాట్లాడుతూ ఈనెల ఆఖరిలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యుల సమస్యలపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లాలో ఉన్న యూనియన్,జిల్లాకమిటీ ,డివిజన్,మండల స్థాయిసభ్యులుహాజరు కావాలన్నారు ఈనెల చివరిలో సభ తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ,జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ ,పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి వెంకన్న,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బిట్ర సాయిబాబ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కుల సంపత్ కుమార్, పాల్వంచ మండల అధ్యక్షులు చెన్నబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర



మఠంపల్లి, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక)

మఠంపల్లి మండలంలోని ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా అమ్మవారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి భూక్యా నీలా మంజు నాయక్ దంపతులు చీరే,సారే,గాజులు అందజేసి మొక్కులు చెల్లించారు.గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి మహిళలు భారీ ప్రదర్శనగా అమ్మవారికి బోనాలు,మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.చల్లంగా చూడమ్మా ముత్యాలమ్మ తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు.అన్ని వర్గాలు కుటుంబ సభ్యులతో తరలివచ్చి అమ్మ వారికి బోనాలు సమర్పించారు.దేవాలయానికి ఎదురుగా ఉన్న పోతురాజుకి భక్తులు గొర్రెలు మేకలు కోళ్లను కోసి మొక్కులు చెల్లించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్,మాజీ సర్పంచులు భూక్య నాగు నాయక్,బానోతు నాగు నాయక్,బానోతు మాన్ సింగ్ నాయక్,భూక్య భరత్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు పున్న నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా రవీందర్ నాయక్,భూక్య మాంగు నాయక్,భూక్య గోవర్ధన్ నాయక్,రాహుల్ నాయక్,లచ్చి రామ్ నాయక్, హనుమాన్ సింగ్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక)

మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఈ కళ్యాణం లో పీటలపై గ్రంధి శ్రీనివాసరావు గీత దంపతులు పాల్గొన్నారు.

## పి ఎం నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ కు దరఖాస్తు చేసుకోవాలి

మఠంపల్లి, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక)



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో పీఎం నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకం ద్వారా, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం మని సూర్యాపేట జిల్లా గిరిజన మోర్చా నాయకుడు బానోత్ రంగా నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద కుటుంబ పెద్ద అనారోగ్యం, ప్రమాదం లేదా ఇతర కారణాల వల్ల మరణించినట్లయితే, ఆ కుటుంబానికి రూ.20,000/- ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ పథకం నుండి ఇప్పటికే ఎంతోమంది లబ్దిపొందాలి కానీ అవగాహన లేకపోవడం వల్ల అందరికీ లబ్ధి చేకూరలేదు. అందుకే మన సూర్యాపేట జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, అర్హత ఉన్న వారు తప్పకుండా దరఖాస్తు చేయాలని కోరారు.ఇందుకు కావాల్సిన పత్రాలు, మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు (మరణించినవారి, దరఖాస్తుదారు)రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్ వివరాలు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు రెండు, పేదరికం నిరూపించే పత్రాలు (వైట్ రేషన్ కార్డు / ఆదాయ ధృవీకరణ పత్రం) జత చేయాల్సి ఉంటుందని అన్నారు.

## చతుర్మాస దీక్ష లో భాగంగా ఇంటిట భగవాన్ నామ స్మరణ



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 3:

పూజ్యపాదులు శ్రీ విష్ణుసేవానందగిరి స్వామివారి సంకల్పము చాతుర్మాస దీక్ష లో భాగంగా ఇంట్టింట భగవాన్ నమ జపము లో బాగంగా గీత భక్త సమాజం గణేష్ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం అలకాపురి కాలనీ లోని చిట్టిమల్ల దామోదర్ విజయలక్ష్మి గృహములో సత్ సంఘము స్వామివారి ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించారు. శ్రీమద్భగవద్గీత పారాయణము ,భగవాన్ నామ జపము, స్వామివారి ప్రవచనము .. ఆ కృష్ణ పరమాత్మ అనుగ్రహముతో నిర్విగ్నముగా జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతిఒక్కరికి భగవంతుని కృప కలగాలని, సుఖః సంతోషాలతో భగవంతుని స్మరణలో నిమగ్నమై ఉండాలని స్వామివారు ఆశీర్వదిచారు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బండ సత్తయ్య, దేవిశెట్టి హన్మాండ్లు, ఉప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి

**-ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు తెలియజేయాలి**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొమ్మాట నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి,బిసి అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలకు పథకాలతో పాటు అదనంగా ప్రజల శ్రేయస్సుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు, స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రజల్లోకి ప్రతి గడపకు తీసుకెళ్లాలని దిశ నిర్దేశించారు పార్టీ కార్యకర్తల అభిప్రాయాల సూచనలు సలహాలు పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఇట్టి విషయాలను పైకి చేరువేసే బాధ్యత మాపై ఉందని కార్యకర్తలకు దీమ వ్యక్తం





చెశారు, రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు,ఇట్టి కార్యక్రమంలో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు క్రియాశీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేయూత







**-జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క**

**-కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం**

**-సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క**

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో

మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా, ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలనే సదాశయంతో తెలంగాణాలోని తమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఇదివరకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందించేలా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, లబ్దిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి ఆయా దశలను అనుసరిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కాగా, పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, ఇంకనూ కొంతమంది అర్హులు మిగిలి ఉన్నందున వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల ఛైర్మన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎం.ఏ నగర్ పోచమ్మ తల్లీ ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదానం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 03, (తెలంగాణ పత్రిక)

మియాపూర్ డివిజన్ పరిధిలో ని ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీ 03 ఆగష్టు 2025 ఆదివారం రోజున శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో అమ్మ వారి ఆలయం వద్ద అమ్మవారి చీరల వేలం పాట నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఒడిబియ్యం అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. శివ సత్తులు రాకేష్, దుర్గయ్య లను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.అనిల్ కుమార్, పోచమ్మ దేవాలయం





కమిటీ అధ్యక్షులు దూలం రాజు గౌడ్, జెనరల్ సెక్రటరీ దేవేందర్, కమిటీ సభ్యులు వెల్డింగ్ రాజు, పి.రాజు, మధు, పవన్ నేత, మల్లేష్, చాకలి రాములు, మోహన్, డప్పు రాములు, బండి రామకృష్ణ గౌడ్, కాలనీ మహిళలు నర్సమ్మ, కే. లక్ష్మీ, యశోద, రాధిక, సుగుణ, జి. లక్ష్మీ, మొగలమ్మ, డి. సుజాత, డి లావణ్య తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణలో బాగంగా మొక్కలు నాటిన కంటెస్టెడ్ ఎమ్మెల్యేరవికుమార్ యాదవ్

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 03, (తెలంగాణ పత్రిక)

మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ లో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇండ్ల నిర్మాణం, రైతులకు ఆర్థిక సహాయాల గురించి అంతేకాకుండా రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదల, రైల్వే అభివృద్ధి , అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా , ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి ,బేటి బచావో బేటి పడావో , సుకన్య సమృద్ధి యోజన ,ఆయుష్మాన్ భారత్ వంటి మౌలింగా సదుపాయాల గురించి ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలు , నాయకులను కోరుతున్నానని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావున రాష్ట్ర పార్టీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లలో అమ్మ పేరుతో చెట్టు నాటి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, మనోహర్, గుండె గణేష్ ముదిరాజ్,పట్టాభిరామ్ చందు,



రత్నకుమార్, ఆంజనేయులు, శివరాజ్, సురేష్, శ్రీను, ప్రసాద్ , జిల్లా ,రాష్ట్ర నాయకులు ఓబీసీ మోర్చా, దళిత మోర్చా ,ఎస్టి మోర్చా, యువ మోర్చా, డివిజన్ పదాధికారులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆర్థిక సంక్షేమ పథకాల సమగ్ర ప్రాచుర్యాన్ని పెదకపర్తి లో శిబిరం ఏర్పాటు అభినందనీయం

**-ప్రధానమంత్రి జన్ ధన్ యోజన సురక్ష అటల్ పెన్షన్ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి**

**- అమర రామమోహన్ రావు**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 3:**

ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఐ), కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారతదేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా పెదకపర్తి గ్రామ పంచాయతీలో విస్తృత స్థాయిలో ఆర్థిక సంక్షేమ శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో ప్రధానమంత్రి జనధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, మళ్లీ కేవైసి పూర్తి చేయించడం ,నామినీ నమోదు చేయించడం, యుపిఐ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారించబడింది.ఈ కార్యక్రమానికి అమర రామమోహన్ రావు , మేనేజింగ్ డైరెక్టర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన ప్రధాన మంత్రి పథకం ద్వారా సాధించిన విజయం, డెబిట్ ద్వారా






లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందించడం, ఖాతాదారులందరూ రీ ఈ కేవైసీ పూర్తి చేయడం, నామినీలు నమోదు చేయడం, డిజిటల్ చెల్లింపుల వినియోగం పెంపొందించడం ఎంత అవసరమో వివరించారు. సహదేవన్ రాధాకృష్ణన్, చీఫ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ సర్కిల్,ఎస్హెచ్జి సభ్యులు, ఫీల్డ్ సిబ్బంది కృషిని అభినందిస్తూ, వ్యక్తిగత బ్యాంక్ లింకేజ్ ద్వారా మరింత ఆర్థిక సాధికారతకు దోహదపడేలా చేయాలని పిలుపునిచ్చారు. ఎం. శ్రవణ్ కుమార్,డిఆర్డిఓ ఏపీ డి నల్లగొండ,ఎస్హెచ్జి లకు దేశవ్యాప్తంగా రూ.25,000 కోట్ల రుణాల మంజూరుతో పాటు తెలంగాణలో రూ.1,000 కోట్ల విలువైన రుణాలు జారీ చేసిన విషయాన్ని వివరించారు. జిల్లాలో ఉన్న ఖాతాల్లో చాలావరకు యాక్టివ్ కాకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బీమా క్లెయిమ్‌లపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ శిబిరంలో 600 మందికి పైగా ఖాతాదారులు పాల్గొని అనేక సేవలను పొందారు.లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ, బ్యాంక్ వారు ఇంటి వద్దకే సేవలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి ఒక్కరిని ఆర్థిక సేవలకు నేరుగా చేరువ చేసే దిశగా నిరంతర కృషి చేస్తుందనే నిబద్ధతను పునరుద్ఘాటించింది.ఈ కార్యక్రమంలో రవి కుమార్ వర్మ జనరల్ మేనేజర్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్,బినోద్ కుమార్ సిన్హా డిప్యూటీ జనరల్ మేనేజర్ నల్గొండ, ప్రియబ్రత మిశ్రా డీజీఎం నల్గొండ ,ప్రాంతీయ మేనేజర్ కె. శివ కృష్ణ బాబు , లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్,డిఆర్డిఏ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో బోనాల పండుగ

**-బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,**

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 03,**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో బోనాల పండుగను పురస్కరించుకుని శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ మహంకాళి తల్లి, శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో విలేజ్ కమిటీ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ అరేఖపూడి గాంధీ , ఎంబీసీ ఛైర్మెన్ శ్రీ జెరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్, కార్పొరేటర్ మాట్లాడుతూ.అమ్మవారి కృప ఎల్లప్పుడూ శేరిలింగంపల్లి ప్రజలపై ఉండాలని, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బోనాల వేడుకను, ఫలహారం బండి, తోట్టేల ఊరేగింపుల్లో అందరూ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష్ణ, సోమయ్య యాదవ్, ప్రణయ్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్, సుభాష్ రాథోడ్, సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, శశి కిరణ్, బ్యాండ్ రాజు, బ్యాండ్ రమేష్, నవీన్ గౌడ్, నరేష్, గోపాల్ యాదవ్, నయీమ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.






# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-యువత సన్మార్గంలో నడవాలి.**

**-ఏ.ఐ.వై.ఎఫ్.రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్.**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 3:**

ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల మహాసభ అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ సిపిఐ కార్యాలయంలో పైడిపల్లి శశి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యుగేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పోరాటాలు నిర్వహించింది ఏఐవైఎఫ్ అని, ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరంతరం యువతను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తున్నది ఏఐవైఎఫ్ అని, దేశ సంపద అయిన యువతను పాలకులు విస్మరిస్తున్నారని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి నెరవేర్చకుండా యువతను మోసం చేసిందని, డిగ్రీలు, పీజీలు చేత పట్టుకొని ఉద్యోగాల కోసం తిరుగుతే ప్రభుత్వ ఉద్యోగాలు దొరకకపోవడంతో ప్రైవేట్ సెక్టార్లలో ఎంతోమంది యువతీ,యువకులు చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నారన్నారు. నేటి సమాజంలో యువత సన్మార్గంలో నడుస్తూ చెడు అలవాట్లకు పోకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరించడం పట్ల ఏఐవైఎఫ్ స్వాగతిస్తుందని,




నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు ఊరట కలిగించాలని యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏ.ఐ.వై.ఎఫ మండల నాయకులు చెంచల రవి.పైడిపల్లి శశి,మహేష్,శ్యామ్,అజయ్,హరీష్,నవీన్,వెంకట్,కార్తీక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాజపేట, తెలంగాణ పత్రిక:**

పేదల కళ సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రంలో మార్నింగ్ భాగంగా ఐలయ్య అశోక్ టీ స్టాల్ వద్ద టీ తాగి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు చేశారు. నిర్మాణం త్వరగా పూర్తిచేసిన వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తానని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే సీకు సిమెంటు విక్రయించాలని షాప్ యజమానులకు సూచించారు అనంతరం మండల కేంద్రంలో రజక, ఎస్సీ కాలనీ లో పలువురుని ఆప్యాయంగా పలకరించి మున్సిపల్ కార్మికుల సమస్యలు తెలుసుకుని స్వయంగా చీపురు పట్టి ఊడ్చి చెత్త



ఎత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జింఖానా గ్రౌండ్స్ లో నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ క్రీడా పోటీలు

**-పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే,కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో డి.మధుకర్ నాయక్,జంపన ప్రతాప్**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్03 తెలంగాణ పత్రిక :**

కంటోన్మెంట్ నియోజకవర్గం జింఖానా గ్రౌండ్ లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ ఓపెన్ మీట్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే,కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో డి.మధుకర్ నాయక్,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, మాస్టర్ అథ్లెట్అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా30 నుంచి 95 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో



పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను మధుకర్ నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోర్డు సీఈవో డి.మధుకర్ నాయక్ ను శాలువాతో సన్మానించి,మేమేంటో బహుకరించారు.అనంతరం పలు క్రీడల్లో గెలుపొందిన



క్రీడాకారులకు బోర్డు సీఈవో మధుకర్ నాయక్ మెడల్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.దేవేందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ప్రభు కుమార్ గౌడ్, కోశాధికారి డి.లక్ష్మి,350 మంది మాస్టర్ అథ్లెటిక్స్ పాల్గొన్నారు..

# కొత్త పెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం




**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగస్టు3(తెలంగాణ పత్రిక)**

రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో కొత్త పెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు, సుమారు 276 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 46 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్టుగా కంటి పరీక్షల నిర్వాహకులు మదర్ ఖాన్ తెలిపారు వీరికి ఏడవ తేదీ గురువారం రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తారని నిర్వాహకులు బండ గోపాల్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, సభ్యులు గుండేటి రామచంద్రం,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, తాజా మాజీ కౌన్సిలర్ వాసాల రమేష్ ఖాజా ఖాన్, గున్నాల రమేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు



**హుజురాబాద్ ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)**

ఆదివారం రోజున ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా వాసవి వనిత క్లబ్ వనితలందరూ జరుపుకోవడం జరిగింది. సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మాట్లాడుతూ..ఫ్రెండ్షిప్ డే ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. స్నేహం అనేది వయసు, పరిస్థితులతో సంబంధం లేకుండా హృదయంతో ఏర్పడే గొప్ప అనుబంధం. స్నేహితులు మన బాధలను పంచుకుంటారు, సంతోషాన్ని రెట్టింపు చేస్తారు. స్నేహితుల దినోత్సవం కేవలం ఒక రోజు కాదు,మన జీవితంలో స్నేహితులు ఎంత ముఖ్యమో వారికి తెలియజేసే సందర్భం. స్నేహం ఎలాంటి స్వార్థం లేకుండా ఒకరి కోసం ఒకరు నిలబడటం, కష్టాల్లో తోడుగా ఉండటం, సంతోషాలను పంచుకోవడం లాంటివి ఈ రోజు గుర్తు చేస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ తో శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షులు స్వామి శెట్టి అఖిలాండం, సెక్రటరీ నూక సంధ్యారాణి, ట్రెజరర్ దోమకుంట్ల జ్యోతి,చార్టెడ్ ప్రెసిడెంట్ గర్రెపల్లి అరుణదేవి, పాస్ట్ ప్రెసిడెంట్స్ రాధికా, లావణ్య, తదితర వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జరగబోయే

## శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 03(తెలంగాణ పత్రిక):-**

శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈ నెల 17న జరగబోయే శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోన్నత ఆహ్వాన పత్రిక ఆదివారం దేవాలయ కమిటి సభ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవలయకమిటి చైర్మన్ శెట్టి శివ కుమార్,అధ్యక్షులు మయిని ఆనందప్ప,ప్రధాన కార్యదర్శి పట్నంశెట్టి విశ్వనాథ్,కోశాధికారి పవన్,సలహాదారులు నెల్లి కుమార్,తరని మఠం చండిశ్వర్,యదప్ప,సిద్ధప్ప,గిరిధర్,భద్రప్ప,బలరాజ్,శ్రీకాంత్, రవి,భాను,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పద్మశాలి కార్యవర్గం

**-స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా పద్మశాలి ఎన్నికలు**

**-రసవత్తరంగా పద్మశాలి ఎన్నికలు**

**-అధ్యక్షులుగా భోగ రాజేశం**

**రాయికల్ ఆగష్టు 03(తెలంగాణ ప్రతిక):**



స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి .అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి , కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి.పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ , కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బ రిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు.కాగా హొరాహొరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్ , కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి , ఎలిగేటి రాజ్ కిషోర్, పోప సభ్యులు సింగని రామదాస్, గాజంగి రాజేశం , భూమేశ్వర్, సత్యనారాయణ , అభయ్ రాజ్, రమేష్ , రాము , విజయ్ , హరి , నరేష్, గంగాధర్, శ్యామ్ ,నరహరి పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# నేడు విద్యుత్ కు అంతరాయం

**తెలంగాణ పత్రికబీ ఆగస్టు 3 ఖమ్మం స్టాపర్/ వైరా:**

వైరా సబ్ స్టేషన్,ఆసిస్టెంట్ ఇంజనీర్. పి సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో వైరా మండలం రూరల్ 11కేవీ లక్ష్మీపురం ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు స్నానాలా లక్ష్మీపురం, ముసలమడుగు, కొండాకొడిమ, ఖానపురం గ్రామ పరిసర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి.

## బాల నటుడు (పుష్ప రాజ్ )దృవన్ సత్య వర్మ ను సన్మానించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ..



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 03,(తెలంగాణ పత్రిక)**

జాతీయ రెజ్లింగ్ పోటీలో హైదరాబాద్ కొండాపూర్ కు చెందిన బాల నటుడు (పుష్ప రాజ్ )దృవన్ సత్య వర్మ ను సన్మానించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, చత్తిస్ ఘడ్ లో నిర్వహించిన అండర్ 11 పోటీల్లో రాణించి రెండు బంగారు పథకాలను అందుకున్నాడు దృవన్ సత్య వర్మ. అందుకుగాను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ,సత్కరించి మునుముందు అంతర్జాతీయ స్థాయి రెజ్లింగ్, పాల్గొని మరిన్ని పథకాలను తేవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్, మరియు రాజమోహన్ రావు, రమేష్ యాదవ్, జైపాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు..

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**-ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వనపర్తి జిల్లా అధ్యక్షులు భరత్**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03:**

పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్**




**భువనగిరి ఆగస్టు 3 తెలంగాణ పత్రిక :**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాటి సమైక్య పాలకులతో పోరాటాలు చేసి పోలీసుల లాఠీల కు తూటాలకు రబ్బరు బుల్లెట్లకు వెనకాడకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకు ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ ర్ సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన సమావేశంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా కోర్ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా చంద్రన్న ప్రసాదు మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు నేలకొరిగారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి చితికిపోయారని వారిని ఆదుకోవడానికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో బట్టు రామచంద్రయ్య ఎర్ర జాన్సన్ ఎండి జహంగీర్ బాకారం లావణ్య కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి. వెలిమినేటి నాగరాజు.బాలలక్ష్మి. చిత్ర. కొండాపురం శ్రీను బాలస్వామి ఎలిమినేటి పరమేష్ గంగాధర్ సత్తయ్య ఏ స్వామి. అనంతుల గురుమూర్తి. రాజేందర్ దుర్గయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయంలో జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్03 తెలంగాణ పత్రిక :**



శ్రావణమాస బోనాలు పురస్కరించుకుని కంటోన్మెంట్ మూడో వార్డు అన్నా నగర్ పోచమ్మ దేవాలయంలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి,ఆలయ కమిటీ సభ్యులు జంపన ను శాలువా తో సన్మానించారు.

# అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం

**కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 3:**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ వారి సర్వసభ సమావేశం గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్స్ నందు నిర్వహించినారు. ఈ సభకు పాలకవర్గ సభ్యులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం నందు బ్యాంక్ సీఈఓ బ్యాంకు యొక్క ఆస్తులు అప్పులు వివరాలు తెలియజేశారు అనంతరం అధ్యక్షులవారు పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇట్టి తీర్మానంలో గౌరవ హైకోర్టు వారి తీర్పును సభ ముందు నుంచి (21549ఆఫ్2025) సభ్యుల నుంచి ఆమోదం తీసుకొని తీర్మానంక ప్రకారం గత కమిటీ అనగా 2007 నుండి 2017 వరకు ఉన్న పాలకవర్గ సభ్యులైన కర్ర రాజశేఖర్,ఎండి షమియోద్దీన్, ఈ లక్ష్మణ్, రాజు,వరాల జ్యోతి, దేశ వేదాద్రి,అనురాగ్ కుమార్, కే రవి, సరళ ప్రసాద్, వజీర్



తాటికొండ భాస్కర్,భాషేటి కిషన్,బొమ్మరాది సాయి కృష్ణ, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముత్తసాని క్రాంతిసభ్యుల ను బ్యాంకు సభ్యత్వం నుండి శాశ్వతంగా తొలగించడానికి సభ ఆమోదం, అలాగే బైలా నంబర్ టు కు సంబంధించి గతంలో ఉన్న బైలా ప్రకారం వ్యవహారిక విస్తీర్ణం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నదానిని పాత బైలా ప్రకారం 10



కిలోమీటర్లు గా సభ ఆమోదించారు. ఈ సమావేశంలో మడుపు మోహన్ ముక్క భాస్కర్, రేగొండ సందీప్ శ్రీమతి మూల లక్ష్మి విద్యాసాగర్ మంగి రవీందర్ నాగుల సతీష్ మార్గరాజు గంజి అంజయ్య తో పాటు బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్ బ్యాంకు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళ్యాణ ఆదయ బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులే

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**జమ్మికుంట ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక)**

ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు.కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు.భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు.భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు.కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు. అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు. 1920లో భారత దేశంలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు.నేడు బూర్జువా భూస్వామి ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు .దేశ రక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఆధారపడి ఉందన్నారు.మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు.భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగం మార్చే కుట్రతో బిజెపి పనిచేస్తుందన్నారు మతోన్మాద కార్పొరేట్ విధానాలతో దేశ సార్వభౌమత్వానికి నష్టం కలిగిస్తున్నారన్నారు. పార్టీ స్వతంత్ర బలాన్ని



పెంచుకుంటూనే వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణ కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దారిద్రం, పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్, సమ్మయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్తెలంగాణపత్రికఆగష్టు3:

ఈ శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం 7వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపించలేకపోయారని, ఇప్పుడు శుభప్రదమైన శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన వారంతా వెంటనే నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఇళ్లు మంజూరు చేయక నిరుపేదల్లో నిరాశ మిగిల్చిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం



నిరుపేదలకు ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదని చెప్పారు. గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలన్నదే ఇందిరమ్మ ఇంటి పథకం ఉద్దేశమని, దానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, 8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు కాల్వ మల్లేశ్,



కంది అశోక్ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య, అయితం మహేష్, పురంశెట్టి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సెలువుల దినాలలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**-ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి పిల్లలపై ఒత్తిడి పెడుతున్న యాజమాన్యం**
**-పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు పాటించని ప్రభుత్వ నియమాలు**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 03 పెబ్బేరు పట్టణం:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెబ్బేరు పట్టణ కేద్రంలో ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను నిరసనగా బంద్ చేయడం జరిగింది. ఈ చర్య విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నదిగా మానసిక ఒత్తిడి పెంచుతున్నదిగా ఏబీవీపీ ఆరోపించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి ఏడాది పొడవునా పిల్లలపై ఒత్తిడి పెడుతున్న తీరును ఏబీవీపీ ఖండిస్తోంది. ఆదివారాల్లో కూడా తరగతులు నడపడం విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే చర్య ఇది విద్యా రంగంపై



తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం కలిగి ఉంది. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యతగల అధికారుల ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు. ఏబీవీపీ చెబుతున్నది ఏంటంటే విద్యార్థుల విశ్రాంతికి, వ్యక్తిగత అభివృద్ధికి ఆదివారం అవసరం. దానిని



కూడా హరించడం శిక్షణ పేరుతో మానవత్వానికి వ్యతిరేక చర్య ఈ విషయాని విద్య అధికారులు దృష్టి కి కూడా తీసుకెళ్తాము అన్ని పెబ్బేరు ఏబీవీపీ) విద్యార్థి సంఘాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, హరీష్, పవన్, శివ, కార్తీక్, దిలీప్, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ అవగాహన సదస్సు

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 3**




ఆదివాసి నాయక పోడ్ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాబ్బా సుధాకర్, ఆదివాసి నాయకపోడ్ జాతీయ కోఆర్డినేటర్ నెమలి నర్సన్న, గార్ల పిలుపు మేరకు ఆదివాసి నాయక పోడ్ ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామారావు అధ్యక్షతన ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని నాయకులగూడెం గ్రామం ములుగు జిల్లాలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం కోసం విధి విధానాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆదివాసి నాయకపోడ్ గుర్రపు రామారావు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ఆదివాసి హక్కులను, చట్టాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఆదివాస ఐక్యతగా ఉంటేనే వారి హక్కులు రక్షించ బడతాయని వివరించే రూ ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసీ నాయక పోడ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఆదివాసి హక్కులు, చట్టాలు గూర్చి అవగాహన కల్పించిన గుర్రపు రామారావు కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నాయకులగూడెం గ్రామ కమిటీ కూడా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ నాయకులు కొండ రవళి, ఉమ్మడి నరసింహారావు, పోలం రవి, ఉమ్మడి జ్యోతి, పూనెం శేఖర్, పోడం రాంబాబు, కుడుతుల నవీన్, కర్ర సుజాత, ఉమ్మడి మధులిక. తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పిసిసి మహేష్

**కామారెడ్డి, ఆగస్టు 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



నిజామాబాదు జిల్లా ఆర్మూల్ లోని పివిఆర్ ఫంక్షన్ హాలులో ఉమ్మడి నిజా ఆగస్టు 3 మాబాద్ జిల్లా కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి శ్రీమతి సీతక్క ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి భూపాతి రెడ్డి తోట లక్ష్మీకాంత్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ వెంకట్ కార్పొరేషన్ చైర్మన్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలబోలు సాయి శ్రీహన్స్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ కేర్ హెల్త్ సీనియర్ హెల్త్ ప్లానర్ అయినటువంటి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు సౌమ్యరెడ్డి దంపతుల కుమారుడు నలబోలు సాయి శ్రీహన్స్ రెడ్డి జన్మదిన వేడుక ఆదివారం నాడు ఖమ్మంలోని మోతి నగర్‌లోని వారి నివాసంలో ఎంతో ఉత్సాహంగా, హర్షాతిరేకాల మధ్య నిర్వహించబడింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. వేదికను రంగురంగుల ఫ్లెక్సీలు, బెలూన్లతో సజావుగా అలంకరించారు. చిన్నారి శ్రీహన్స్ రెడ్డి ప్రత్యేకంగా డిజైన్ చేసిన కార్టూన్ థీమ్ డెకరేషన్ మధ్య చక్కగా తయారైన కేక్ కట్ చేయగా, అక్కడి పిల్లలు ఆనందంగా ఉల్లాసంగా గడిపారు. పిల్లల కోసం ఆటలు, పోటీలు నిర్వహించగా అందరికీ బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ కరాటే వేణు ప్రత్యేకంగా వచ్చి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిన్నారిలో ఉన్న ఉత్సాహం, చురుకుతనం చూసి భవిష్యత్తులో చక్కటి ఎదుగుదల కావాలని ఆశీర్వదించారు. ఇతర అతిథులుగా నలబోలు జనార్దన్ రెడ్డి, సూర్యకళ, శీలం పుల్లారెడ్డి, అనూష, బీరెల్లి



జానకిరెడ్డి, స్వప్న, నలబోలు అశోక్ రెడ్డి, ఉష ,శీలం వెంకట రెడ్డి వరలక్ష్మి సానికొమ్ము నిఖిల్ రెడ్డి నవీన,కర్నాటి అంకాల రెడ్డి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీతో పేద ప్రజల కుటుంబాలలో సంతోషం

నేరేడుచర్ల: ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు పంపిణీతో పేద ప్రజల కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతుందని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి గారు అన్నారు ఆదివారం నేరేడుచర్ల మండలం దాసారం ముకుందాపురం సోమవారం బూర్గుల తండా గ్రామాలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేసిన తదనంతరం నేరేడుచర్ల లోని 12వ వార్డులో గల 4015015 రేషన్ షాప్ లో నూతన రేషన్ కార్డులు మరియు కార్డులలో పేర్లు ఎక్కించుకున్న వారి కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనటువంటి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి గారు హాజరై నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసేముందు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలు నుండి ఒక రేషన్ కార్డు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చినటువంటి రెండు సంవత్సరాల లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికై నూతన రేషన్ కార్డులను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు నూతన కార్డులు వచ్చినటువంటి లబ్ధిదారులు సెప్టెంబర్ ఒకటి నుంచి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేరేచర్ల టౌన్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పాత నేరేడుచర్ల చెరువు చైర్మన్ యామిని వీరయ్య మాజీ సర్పంచులు ఆకారం వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు జంగిలి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్లు షేక్ బాషా నాగయ్య కాంగ్రెస్



పార్టీ మహిళా సంఘం నాయకురాలు నక్క రమాదేవి మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వేంపల్లిలో వృద్ధుడి దారుణ హత్య

మల్లాపూర్ ఆగస్టు 3 తెలంగాణ పత్రిక



మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలోమృతుడు సకినపెల్లి కాశీం తండ్రి భీమయ్య కి ఇద్దరు కుమారులు సంతానం. సకినపల్లి లక్ష్మీనర్సయ్య మరియు సకినపల్లి సాయిలు. మృతుని భార్య చనిపోయినప్పటినుండి తన కుమారులే తన బాగోగులు చూసుకుంటూ ఒక నెల పెద్ద కొడుకు వద్ద మరొక నెల చిన్న కొడుకు వద్ద ఉంటూ తన పాత ఇంట్లో ఉంటున్నాడు. గత 10 సం.రాల క్రితం మృతుని తమ్ముడు సకినపల్లి ఉషన్న మృతుడు నివాసం ఉంటున్న పాత ఇంటి పక్కన నాలుగు గుంటల భూమి అదే గ్రామానికి చెందిన నిందితులకి నానం చిన్న హనుమండ్లు మరియు నానం రాకేష్ లకు అమ్మగా అట్టి భూమి గురించి మరియు ఇంటి వద్ద గల బాత్రూం ల గురించి నిందితులకి ఇప్పటినుండో గొడవలు జరిగి పెద్ద మనషుల సమక్షంలో పంచాయతీలు కూడా జరగగా సమస్యలు పరిష్కారం కాకపోవటం తో అలా మృతుని పై నానం చిన్న హనుమండ్లు మరియు నానం రాకేష్ లు కోపం పెంచుకున్నారు. రాత్రి సమయం సుమారు 07:30 గంటల సమయంలో మృతిని పెద్దకొడుకు లక్ష్మి నర్సయ్య ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి తన పాత ఇంటికి వెళుతుండగా నిందితులు గోపీనేని చిన్నరాజం ఇంటివద్ద రోడ్డు వద్ద ఆపి కట్టేతో ఇద్దరు కలిసి కొట్టగా తల పైన ముఖం పైన బలమైన రక్త గాయాలు అయిఅక్కడికక్కడే చనిపోయాడు నిందితులు అక్కడి నుండి బైక్ పైన ఎక్కడికో పారిపోయినారు

# ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం

## -రక్తదానానికి ముందుకు రావడం అభినంద బియ్యం

కామారెడ్డి ,ఆగస్టు 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సహకార బ్యాంకులో సహాయ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి కేంద్రానికి చెందిన లింగయ్య గారి సాయి ప్రణీత్ గౌడ్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని ప్రతిరోజు 30 మిలియన్ల రక్తాన్ని వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. 2007లో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం ప్రారంభించిన రక్తదాన కార్యక్రమాలు నేటికీ రాష్ట్రమంతా విస్తరించి ప్రతిరోజు ఐదు నుండి పదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తున్నామని రక్త దాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎలాంటి సంబంధం లేకపోయినా రక్తసంబంధంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, రక్తదానం చేసిన సాయి ప్రణీత్ కి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,లింగయ్య మహేందర్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది.

# అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దు

## - ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు

పినపాక,, ఆగష్టు 03(తెలంగాణ పత్రిక)

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ఆదివారం వాహనాల తనిఖీలను ఏడూళ్ళ.బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మండలంలోకి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు. ఈ



కార్యక్రమంలో ఏడూళ్ళ.బయ్యారం పోలీస్ స్టేషన్ సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు

# పగలు ఐస్?క్రీంలు అమ్ముతూ రాత్రిళ్లు చోరీలు చేస్తున్న దొంగల ముఠా

కామారెడ్డి, ఆగస్టు 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో పగలంతా ఐస్ క్రీములు అమ్మి రెక్కీ నిర్వహిస్తూ.. రాత్రుళ్లు చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో ఓ మైనర్ కూడా ఉండడం గమనార్హం. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలను వెల్లడించారు. గతనెల 25న భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామ శివారులో రెడీమిక్స్ కంపెనీలోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు వాచ్?మెన్లను బెదిరించి మొబైళ్లు, 11వేల విలువ చేసే ఐరన్ రాడ్లను అపహరించారు. అలాగే 27న రాజంపేట మండలం తలమడ్ల శివారులో ఉన్న జెన్ అడ్వాన్సర్స్? కంపెనీలో చొరబడిన దుండగులు రూ.15 లక్షల విలువ చేసే వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ రెండు కేసుల్లో పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారణ ప్రారంభించారు. నవోదయలో ప్రవేశాల కోసం గడువు పొడిగింపు భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద ఒకరిని, కామారెడ్డిలో నలుగురిని హైదరాబాద్?లో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో దొంగిలించిన సొత్తును హైదరాబాద్ ముషీరాబాద్?లో విక్రయిస్తారని తేలింది. గతంలో వీరిపై ఆరు కేసులు ఉన్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తానే అలీ, బిర్దేష్ అలీ, సల్మాన్, మహమ్మద్ సమీర్, ఓ మైనర్? ముఠాగా ఏర్పడి కామారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, ఆదర్శ



నగర్ కాలనీల్లో నివాసం ఉంటున్నారు. వీరు చోరీ చేసిన వస్తువులను ముషీరాబాద్?? చేర్చడానికి ఆ ప్రాంతానికి చెందిన హాసన్ ఖాన్ అనే వ్యక్తి వాహనాన్ని సమకూరుస్తాడు. ఆ వాహనంలో

# కనీస వేతనాన్ని అమలు చేయాలి ఏఐటీయూసీ

కల్లూరు ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)




అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 18000 చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కల్లూరు లోని ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో కార్మికులకు విభాగాలను బట్టి వేరువేరుగా జీతాలు చెల్లించడం సబబు కాదని అన్నారు .సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కనీస వేతనం 18000 వేయాల్సి ఉండగా అది చెల్లించడం లేదని అన్నారు .చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యం చేస్తూ హక్కులను కాలరాస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు ఏఐటీయూసీ నాయకులు వజేర్మియా ఊడలకృష్ణ ప్రకాష్ చింత పంటి శ్రీను జగదీష్ చార్లెస్ లతోపాటు సునీత నాగమణి కుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం

వాంకిడి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని కనార్ గాం గ్రామంలో ఆదివారం ఆసిఫాబాద్ నియోజక వర్గ యువజన అధ్యక్షులు జీవన్ లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం మని ఆయన అన్నారు.రేషన్ కార్డులు రాని వాళ్ళు ఎవరు అధైర్య పడవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇంకోసారి మీసేవ లో దరఖాస్తు చేసుకోని, ఆ పత్రాలను మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం లో అధికారులకు సమర్పించాలి. అనంతరం రెవిన్యూ అధికారులు విచారణ చేపట్టి, అర్హులు ఉన్నా ప్రతి ఒక్కరికీ వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు జాడి ప్రవీణ్ కుమార్,సునీల్ , రేషన్ దుకాణం డీలర్ , లబ్ధిదారులు మరియు తదితరులు ఉన్నారు.

# గౌడ జర్నలిస్టులకు ఘన సన్మానం




నర్సంపేట ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని ఎస్సార్ కాలేజీ ఆవరణలో గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా )ఆధ్వర్యంలో ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియాలో ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షులు గొడిశాల సదానందం గౌడ్ ముఖ్య సలహాదారులు వడ్లకొండ రాజ గౌడ్ సహాయ కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్ లకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోప అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్,, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండు లింగయ్య గౌడ్,,,ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ గౌడ్,తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, కొయ్యడు సనత్, గొడిశాల గిరి గౌడ్ పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల: ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ బట్టు మధు పాల్గొని, స్నేహితుడి విలువను వివరించారు. "నిజమైన స్నేహితుడు జీవితం లో కలగడం ఓ అదృష్టం. స్నేహం అనేది అపురూపమైన బంధం. ఇది మన జీవన ప్రయాణాన్ని ఆనందంగా మారుస్తుంది" అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలకరాజు శ్రీను, బాలేనా సైదులు, తక్కెళ్ల నాగార్జున, రాపోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహానికి అంకితమవుతూ హర్షాతిరేకాల మధ్య ముగిసింది..

# ఆర్టీసీ బస్సు-ట్రాక్టర్ ఢీ. పలువురికి గాయాలు

కామారెడ్డి, ఆగస్టు 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కామారెడ్డి నుంచి అన్నారం గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గర్గుల్ గ్రామం వద్ద ఎదురు ఎదురుగా ట్రాక్టర్ బస్సు ఢీకొన్నట్లు స్థానికులతో పాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సు డ్రైవర్ సడెన్‌గా బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నారం గ్రామానికి చెందిన గన్నారం పద్మ, తిమ్మకపల్లి కి చెందిన చిట్టాపురం లక్ష్మి, రామారెడ్డి కి చెందిన మాధవి, సయ్యద్ బీ లకు గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ట్రాకర్ బస్సు ముందు భాగాన్ని ఢీకొనడంతో బస్సు స్వల్పంగా దెబ్బతింది. కాగా ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని దేవునిపల్లి పోలీసులు పేర్కొన్నారు.

# నావిత కుటుంబానికి పరామర్శించిన షబ్బీర్

కామారెడ్డి, ఆగస్టు 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు హనుమండ్ల రాజు భార్య అనారోగ్యంతో గత సంవత్సరం నుండి హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించింది. మరణించిన వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సార్ హనుమండ్ల రాజు ఇంటికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. గత పోయిన ఐదు సంవత్సరాల క్రితం ఆయన యొక్క వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఒక మంచి మహిళా నాయకురాలు ను కోల్పోవడం జరిగిందని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజు కుటుంబానికి ఆయన కుమారునికి అండగా ఉంటానని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మసూద్. గురుకుల శ్రీనివాస్. గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్. మెడికల్ రాజు. ఆనంద్. జమీల్. లక్కపది గంగాధర్. కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం


# మంత్రుల పర్యటనలో వెలిచాల



**కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 3:**
ఆదివారం కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్ చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రుల పర్యటన లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఉజ్వల పార్కు సమీపంలో స్పోర్ట్స్ స్కూల్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో జరిగిన కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో మంత్రులతో కలిసి రాజేందర్ రావు పాల్గొన్నారు. అభివృద్ధి పనులతో పాటు పలు అంశాలపై మంత్రులతో ప్రత్యేకంగా రాజేందర్ రావు మాట్లాడారు. రాబోయే రోజుల్లో కరీంనగర్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ




**తుర్కపల్లి, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)**
తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ డప్పు చప్పులతో బోనాలను పోచమ్మ తల్లి దేవాలయం వద్దకు తీసుకెళ్లి బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల్లో భాగంగా అమ్మవారికి బోనాలను సమర్పించినట్లు, పిల్లాపాపలతో గ్రామమంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

-పాల్గొన్న సెక్టార్ సూపర్వైజర్

-తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం




**చుంచుపల్లి మండల్ రిపోర్టర్ ఆగస్టు 3( తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని వెంకటేశ్వరకాలనీ, కిన్నెరాస్టీల్ అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ సీతా మంగమ్మ పాల్గొని ర్యాలీ నిర్వహించారు అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు మొదటి టీకావంటివని. అవి శిశువు రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా అనేక అంటువ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయని అన్నారు. పాలు తాగే శిశువులు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా దృఢంగా తయారవుతారు అన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాల సమతుల్యత మరెందులోనూ దొరకవంటూ తల్లిపాలు ఇవ్వడంవల్ల తల్లి శరీరబరువు త్వరగా తగ్గుతుంది. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కాపడతాయి అంతేకాకుండా తల్లికీ, బిడ్డకీ మధ్య బంధం బలపడుతుంది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ కిన్నెర స్టీల్ అంగన్వాడీ టీచర్లు ఏర్పుల గునమ్మ శ్రీపతిరాజేశ్వరి,,ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం

– గాదే రంజిత్ రెడ్డి

**ఎలిగేడు, ఆగస్టు03, (తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రంలో, బిజెపి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎలిగేడు మండల ప్రభరి కంకణాల జ్యోతి బస్, ఎలిగేడు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గాదే రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, 5వ తేదీన పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి మొట్టమొదటిసారిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు విచ్చేస్తున్న సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలోని ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించినారు. కార్యక్రమం విజయవంతం చేయగలరని అలాగే ఎలిగేడు, జూలపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరికలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. ప్రోటోకాల్ ప్రకారం సీనియర్ నాయకులు గుజ్జుల మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, అమరగొండ గంగయ్య, రాయపాక మనోహర్, లంక మల్లారెడ్డి, పుల్లారావు, అంజయ్య చౌదరి, తిరుపతి, సతీష్, భోగి కిరణ్, అన్నం పెల్లి రవి, కోడరి శ్రీనివాస్, రాహుల్, శ్రీనివాస్, కోయగిరి రాజేందర్, రమేష్, గడ్డం సతీష్ రెడ్డి, అడ్డగుంట తిరుపతి యాదవ్, కోడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ను ప్రజల్లోకి తీసుకో వెళ్ళాలి

**కామారెడ్డి, ఆగస్టు 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం అన్ని రకాల సహాయసహకాలు అందిస్తుంది అని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా డబ్బులు జమ చేస్తుందని, ఉపాధి హామీ పథకం కేంద్రం నిధులతో నడుస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే సర్పంచ్, మున్సిపల్ ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు గా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గెలిచిన తర్వాత ఎలాంటి రాజకీయ కక్ష్యలు లేకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, వెంకట రమణ రెడ్డి గారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి సేవలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అందుకు మద్దతు తెలిపే వారు 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి బీజేపీని బలపరచలని అన్నారు.




## కొల్చారం మండలం కు నూతనంగా విచ్చేసిన ఎస్సైని కలిసి అభినందనలు

-తెలియజేసిన బహుజన నాయకులు

**తెలంగాణ పత్రిక/కొల్చారం:**
కొల్చారం మండలంకు నూతనంగా విచ్చేసినటువంటి ఎస్సై మొహమ్మద్ మెయి నోదీన్ కి కలిసి అభినందనలు బహుజన పార్టీ నాయకులు తెలియజేశారు అలాగే మాజీ కొల్చారం మండల వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యోహాన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడే విషయంలో తమరు ఇంతకుముందున్న వారి కంటే ఎక్కువగా ప్రజలతో మమేకమై ప్రజా దీవెనలను మన్నెలను పొందాలని సమాజంలో జరుగుతున్న క్రైమ్ పై దృష్టి పెట్టి ప్రజలకు శాంతిని నెలకొల్పాలి అన్నీ ఆకాంక్షిస్తున్నామని వారు అన్నారు ఈ సందర్భంగా




ఎస్సై గారు మాట్లాడుతూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ప్రజలు ఫోన్ చేయొచ్చు అని సంప్రదించొచ్చు అని ప్రజా సమస్యలపై దృష్టి పెడతానని పరిష్కార దిశగా ముందుకు నడుస్తానని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వాణి మెదక్ జిల్లా కార్యదర్శి జయరాజ్ మరియు బాలరాజ్ ఉన్నారు.

## అంబర్ పేటలో లింగదీక్ష సమ్మేళనం

-ముఖ్యఅతిథిగా శివసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే హాజరు

**తెలంగాణ పత్రిక ఆగస్టు 3**




ఆదివారం రోజున అంబర్ పేటలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆద్వర్యంలో సుమారుగా 55 లింగదీక్ష సమ్మేల నిర్వహించారు ముఖ్యఅతిథిగా శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, షేంబుల్, మల్లికార్జున, సంతోష్ జన్వాడే ,శివ లోకేష్ పాటిల్, అనిల్ పాల్గొని వీరశైవ లింగాయత్ లకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా అన్ని స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని డాక్టర్ గణేష్ గౌటే ప్రకటన ద్వారా కోరారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

**కామారెడ్డి ,ఆగస్టు 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి ని ది)**
కామారెడ్డి జిల్లా బిక్నూరు మండల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహ కార్యదర్శి పి బాలరాజ్. సిపిఐ మండల కార్యదర్శి జి మల్లేష్ మహిళా కార్యదర్శి ఎం రాజమణి ఎల్లయ్య విట్టల్ సిద్ధిరాములు అనసూయ రాములు నర్సింలు సులోచన శ్రీనివాస్ ఎల్లవ్వ విజయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వం . రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అధిక ధరలు రైతులకు వ్యతిరేక చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతుబంధు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు అర్హులు కాకుండా వారు పార్టీ కార్యకర్తలకి అందిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలను గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని స్వామినాథ కమిటీ ప్రకారం వ్యవసాయ కార్మిక చట్టాలను అమలు చేయాలని నాలుగు నెలల చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు







## జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా సింగారం ఉప్పలయ్య

**గుండాల, తెలంగాణ పత్రిక:**



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో భువనగిరిలో ఆదివారంజరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సింగారం ఉప్పలయ్య ను జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, ఎండి జహంగీర్, ఎలిమినేటి నాగరాజు, అనంతల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ ఘనంగా సన్మానించిన

-విద్యార్థినీ విద్యార్థులు

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుంచుపల్లి మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో. నూతన గ్రంథాలయ చైర్మన్ వీరబాబు,ని ఘనంగా సన్మానించిన, విద్యార్థి విద్యార్థినులు,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులుగా ఇక్కడి నుంచి వెళ్లాలని వారికి ఎటువంటి అవసరాలు ఉన్న తక్షణమే చర్య తీసుకుని తగిన ఏర్పాట్లు చేసి తన వంతు బాధ్యతను నిర్వహించి అన్ని సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు



అందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలిగేడు గ్రామపంచాయతీ 4వ మహాసభ



**ఎలిగేడు, ఆగస్టు03, (తెలంగాణ పత్రిక) -**
ఎలిగేడు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాలుగో మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిపల్లె రవీందర్ మాట్లాడుతూ. ఎలిగాడు గ్రామపంచాయతీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యను పరిష్కరించుకున్నారని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పరిష్కారానికి రాజులేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా తీట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల సరీన్ కోశాధికారి కవ్వంపల్లి దేవేందర్ ఉపాధ్యక్షులు రాయపాక లక్ష్మణ్, ఇరుగురాళ్ల నరసయ్య, ఆసంపల్లి చంద్రయ్య, సత్తు రమేష్, కమిటీ సభ్యులు గోలే మల్లేష్, కావంపల్లి నరసయ్య, కొండ్ర నరసయ్య, దుబ్బాక సుజాత, సుబ్బు లచ్చయ్య, అంబిగాల మల్లయ్య, రవీందర్, చెవుల రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో స్నేహబంధం గొప్పది

-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

-ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 3:**
మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, చిన్నారులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు హ్యాపీ ఫ్రెండ్ షిప్ డే చెప్పుకుంటూ ఫ్రెండ్ షిప్ బ్యాండ్లను కట్టారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సృష్టిలో అన్ని బంధాల కంటే స్నేహబంధం గొప్పదని అన్నారు. కుల మతాలకతీతంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ... స్నేహానికన్నా మిన్న లోకాన ఏది లేదన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొమ్ము శీను, జానీ.నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన చూసి బిఆర్ఎస్ నేతలకు కండ్లమంట

**-మీరు 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి మేము 18 నెలలు చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద చర్చకు సిద్ధమా.**

వేములవాడ, ఆగస్ట్,03,తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.నిన్నటి రోజు నిరుపేదల పెన్నిధి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు 144 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తే బిఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నట్లు అనిపిస్తుంది.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.ఇష్టం వచ్చినట్లు మాట్లాడదామంటే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు. నిన్నటి రోజున మొదటి విడుదల భాగంగా 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది, రెండవ విడత 600 పైచిలుకు, మూడవ విడత మిగతా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది.మున్సిపల్ వివిధ దరఖాస్తులు పరిశీలిస్తే సుమారు 2000 పై చిలుకు లబ్ధిదారులకు ఇల్లు లేవని తెలిసింది.అందరికీ తప్పకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది.గత పది సంవత్సరాల లో మీ ప్రభుత్వ హయాంలో ఇల్లు ఇచ్చి ఉంటే నేడు ఇంతమంది లబ్ధిదారులు ఉండేవారు కాదు కదా.పార్టీలకు అతీతంగా నిన్నటి రోజున పట్టాలు అందజేయడం జరిగింది.. నిరుపేదలకు ఇల్లు లేని వారికి అడుగుజాడ లేని వారికి పట్టాలు అందజేయడం జరిగింది.గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో ప్రతి పథకంలో మీరు ఎంత దోచుకున్నారో ప్రజలకు తెలియదా.దళిత బంధు బీసీ బంధు పేరున దోచుకొని సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాద.ఈరోజు బిఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు నిన్నటి రోజు ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు వింటే వీళ్ళని వారే ఉరికించుకుంటే కొడతారు.మీరు 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మేము 18 నెలల్లో చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద చర్చకు సిద్ధమా..??మా నాయకుడు కాలికి బట్ట కట్టుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూస్తూ ఊరుకోలేక కళ్ళు మండి కడుపు ఉబ్బి కేవలం వల్ల ఉనికి కోసమే మాట్లాడుతున్నారు.బిఆర్ఎస్ వారు అధికారం కూల్పోయిన బాధలో ఉనికిని కోల్పోయి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలు పట్టించుకోవడం లేదని వాట్సాప్ లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు.గత పది సంవత్సరాల లో లబ్ధిదారులు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవు..అగ్రవర్ణాల పాదాల కింద నలిగిన వేములవాడ నియోజకవర్గన్ని మా నాయకుడు ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు..టిఆర్ఎస్ నాయకులు కావాలని అభివృద్ధికి మోకాళ్ళ అడ్డుపెడుతున్నారు.. మన గుడి వెడల్పు చేస్తే అదే తంతు, రోడ్డు విస్తరణ చేస్తే అదే తంతు, బ్రిడ్జి నిర్మాణాలకు చేస్తే అదే తంతు కేవలం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని ఎజెండాగా టిఆర్ఎస్ వారు ముందుకు పోతున్నారు...10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం పదిమందికి కూడా ఇల్లు ఇవ్వలేని నీచమైన చరిత్ర మీది.. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని తమ హెూదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతంపై ఇష్టంతో అభివృద్ధి చేయాలని ఏమాత్రం కాదు..మా నాయకుడు 150 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాడు.. 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరిగింది.. నిన్నటి రోజు రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చేసిన మట్టి తీయడానికి ఎవరైనా 22 లక్షలతో టెండర్ ప్రక్రియ పూర్తవుతుంది.మీ ప్రభుత్వ హయాంలో పిల్లర్లు వేసి వదిలేసారే కానీ ఎందుకు ఇలా నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు ఇది కాదా మీ అసమర్థతకు నిదర్శనం.నిన్నటి రోజు ఇళ్ల పట్టాలు పొందిన చాలామంది మహిళా కళ్ళు ఆనంద భాషాపాలతో ఉప్పొంగిపోయారు.వెనుకబడిన వేములవాడను ముందుకు తీసుకెళ్తున్నాడు.. ఇది చూసి ఓర్వలైకే కొందరు చోటామోటా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. టిఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు చూస్తేనే స్పష్టంగా అర్థమవుతుంది వారికి పేద ప్రజలు అంటే అంత చులకననా..??మీరు అభివృద్ధి చేయలేరు కాబట్టే మీ నాయకుడిని జర్మనీకి పంపారు.. ఒక బీసీ నాయకుడు అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేస్తే చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు..మా నాయకుడు స్థానికుడు కాబట్టే ప్రతిరోజు అనునిత్యం ప్రజల మధ్య ఉంటున్నారు..గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా గత ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఎప్పుడైనా ఉన్నాడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎవరైనా సమస్యలు చెప్పుకోవడానికి అనునిత్యం కార్యాలయం పేద ప్రజలకు అందుబాటులోనే ఉంటుంది..గతంలో కేటీఆర్ కెసిఆర్ ఇతర మంత్రులు వస్తే ప్రతిపక్ష నాయకుల్ని అరెస్టు చేసి జైల్లో వేశారు..కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు మంత్రులు ఎన్నిసార్లు వచ్చిన ఒక్క నాయకుడైన అక్రమంగా అరెస్టు చేశామా..మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే గారికి ఎక్కడైనా చెప్పుకునే వేషులు బాటు ప్రజా ప్రభుత్వంలో ఉంది..ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న వారు ఇప్పటికైనా మాటలు అదుపులో పెట్టుకోవాలి...మీరూ ఇలాగే మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజల నుంచి చీత్కారాలు ఇంకా ఎదుర్కోవాల్సి వస్తుంది జాగ్రత్త.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, తూము మధు, పుల్కం రాజు, ఇప్ప పుల అజయ్, నామాల లక్ష్మీరాజుఓ, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, సిరిగిరి శ్రీకాంత్, కోయల్ కర్ మస్తాన్, కోలాకాని రాజు, కొక్కుల బాలు, అక్కనపల్లి నరేష్, తదితరులు ఉన్నారు.

# ఎర్నేని బాబు దంపతులు ముత్యాలమ్మ వారి పండుగ ఘన సంబరాలు

**-జోడెడ్ల బండితో అమ్మవారి దర్శనానికి ప్రభ రథయాత్ర**

**-అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు**

కోదాడ : ఆగస్టు 03





ముత్యాలమ్మ అమ్మవారి రథయాత్రకు ముస్తాబించిన ఎర్నేని బాబు నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి జోడెడ్ల బండి ప్రభ రథయాత్రను ముఖ్యఅతిథిగా టిపిసిసి డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు పాల్గొని ప్రారంభించారు. జోడెడ్ల బండి ప్రభయాత్ర గా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నేని మాట్లాడుతూ.గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు.నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో గ్రామదేవతల ఆశీస్సులతో అందరు బాగుండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ప్రసాద్ తదితరులు నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి అవగాహన కార్యక్రమం

బోయినిపల్లి,(ఆగస్టు 03, తెలంగాణ పత్రిక)





భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో తెలంగాణలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బోయినిపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సాధించిన ప్రగతి, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈయొక్క లక్ష్యం.అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించి, ఇంటింటికి వెళ్లి ప్రజలకు, గ్రామ అభివృద్ధికి బీజేపీ చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి , జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ గౌడ్ గంగాధర్ చారి, ఇల్లందుల బాలయ్య , రాజురీ కిరణ్ స్వామికుమార్ ,హనుమంత రెడ్డి, ముసుకు విజయేందర్ రెడ్డి, ఇల్లందుల పరశురాములు, రాచర్ల రాజేశం ,జాగిరి వేణు, శ్రీనివాస్, రజనీకాంత్, నరేశ్, వినయ్ ,బోయిని ప్రసాద్, మోడీ నిఖిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

భిక్నూర్, ఆగస్ట్ 03 ( తెలంగాణ దినపత్రిక )





ఈరోజు పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో భిక్కనూర్ గ్రామంలో పలు బూతులలో బూత్ అధ్యక్షుల మరియు మండల నాయకులు మరియు జిల్లాస్థాయి నాయకులు ఆధ్వర్యంలో భిక్కనూర్ పట్టణంలో బూతులలో ఇంటింటి ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ డోర్ స్టిక్కర్ మరియు కరపత్రాలను అందజేస్తూ గ్రామాలలో 100% నల్ల నీరు మరుగుదొడ్ల నిర్మాణం మరియు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ అలాగే యువత భవిత కోసం ముద్ర యోజన యువతకు ఉపాధి, ముఖ్యంగా రైతులకు ఎరువుల గోస తీరేలా రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ అదేవిధంగా తెలంగాణకు అత్యాధునిక సాంకేతికతో ఐదు వందే భారత్ రైళ్ల కేటాయింపు ముఖ్యంగా మహిళలకు కట్టెల పొయ్యి నుండి విముక్తి కల్పిస్తూ ఉజ్వల గ్యాస్ యోజన పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ, చట్టసభలో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో మహిళా సాధికారత, బిజెపి గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమనే నినాదంతో ముందుకు వెళుతుందని తెలియజేశారు. అరిగే నర్సింలు గంధం సురేష్ మాడ రంజిత్ గంధం రాము ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్ జిల్లా కార్యదర్శి రెడ్డి గారి రమేష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ విలాస్ రెడ్డి బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చేయూతనందించిన బిజెపి నేత ఉడుత కుమార్

వీణవంక ప్రతినిధి, ఆగస్ట్ 3( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, మృతుల కుటుంబాలను బిజెపి నాయకులు ఉడుత కుమార్ పరామర్శించి మృతిచెందిన దండవేణి మదునమ్మ వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం పానుగంటి కొమురయ్య ఇటీవలే మృతిచెందగా వారి యొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేసి వారి యొక్క కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిప్పని సమ్మయ్య, బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని విధులు బహిష్కరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



ఇల్లంతకుంట ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు చెల్లించాలని విధులను బహిష్కరించి ప్రిన్సిపాల్ గంగాధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్ కంప్యూటర్ ఆపరేటర్ శంకర్ అటెండర్లు తెలంగాణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ మిత్రుల ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం



ఇల్లంతకుంట ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం లోని ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్నేహానికన్నా లోకాన లేదు మిన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలావుద్దీన్..వడ్డిక అనిల్ రెడ్డి, బట్టు శ్రీనివాస్.గుర్రాల మోహన్ . పండుగ శంకర్.పైడి రాజు.దయ్యాల సురేష్. రవీందర్.చందు.స్వామి.కొలపురం మహేశ్ కాంతు.కిషన్. మహేందర్.చీరాల రాజు.తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# చందా పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

**-రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సూచన.**

**-ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా వసూళ్లకు పాల్పడితే చర్యలు.**

**-యువత మరియు కమిటీ సభ్యులు డబ్బు రూపేనా, వస్తు రూపేనా ప్రజలను ఇబ్బందులకు గురి చేయరాదు.**

**-ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగస్టు 03:-




రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ సబ్ డివిజనల్ వ్యాప్తంగా యువత మరియు గణపతి కమిటీ సభ్యులు ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా చందారూపైన వసూళ్లకు పాల్పడితే బాధితుల ఫిర్యాదుల మేరకు వారిపై చట్టపకారం చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలు ఇష్టప్రకారం ఇచ్చిన వాటిని మాత్రమే స్వీకరించాలని, బలవంతంగా డబ్బులను వస్తువులను వసూలు చేసిన ఎడల చర్యలు తప్పవని తెలిపారు. ఈనెల చివరి వారంలో రానున్న వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల నిర్వహించుకోవడానికి పటిష్ట ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఎలాంటి సంఘాలు కమిటీ సభ్యులు బలవంతంగా వసూళ్లకు పాల్పడిన యెడల డయల్ 100 కు తెలియజేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తయారీ దారులు విగ్రహాల రక్షణ కై 24 గంటల కాపలా ను నియమించుకోవాలి. విగ్రహాల రక్షణ చర్యలు తీసుకోవాలని అందరికీ నోటీస్ లు ఇవ్వడం జరిగింది.